కృత్రిమ గర్భధారణతో మేలుజాతి దూడలను పొందొచ్చు

నవతెలంగాణ-కోదాదరూరల్

రైతులు కృత్రిమ గర్భధారణ ద్వారా మేలు జాతి దూడలను పొందొచ్చని ఈఓ డీఎల్‌డీఏ శ్రీనివాసరెడ్డి తెలిపారు.బుధవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలపరిధిలోని దొరకుంట గోపాలమిత్ర ఆధ్వర్యంలో దూడల ప్రదర్శనలో ఆయన పాల్గొని మాట్లాడారు.దూడలలో సామూహిక నట్టాల నివారణకు మందులు తాగించుట కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఆంధ్రజ్యోతి రవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారులు నాగేంద్రబాబు, చిలుకూరు మండల డాక్టర్ వీరారెడ్డి, డాక్టర్ సురేంద్ర,వీఎల్ఓ వెంకటేశ్వర్లు, పీఏసీఎస్‌చైర్మెన్ ముత్తవరపు రమేష్, గ్రామ పెద్దలు,సూపర్‌వైజరు, గోపాలమిత్రలు పాల్గొన్నారు.



అనుదినం జనపక్షం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

గురువారం 22 జూన్ 2023

లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఆధ్యాత్మికదినోత్సవం

నవతెలంగాణ-మఠంపల్లి

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని మట్టపల్లి లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఆధ్యాత్మికఉత్సవాలు నిర్వహించారు.ఈఉత్సవాలలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మఠంపల్లి సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డి,మండలఅధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య,దేవాలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి విజయ్‌కుమార్,చెన్నూరి మట్టపల్లిరావు పాల్గొన్నారు.

- కోతకు గురవుతున్న కాల్వ కట్టలు
- పూర్తిగా ధ్వంసమైన లైనింగ్
- పనులకు ముందుకు రాని కాంట్రాక్టర్
- భయం గుప్పిట్లో అన్నదాతలు


ఎడమ కాల్వకు... గండ్ల గండం



నాగార్జునసాగర్ ఎడమ కాల్వకట్టలకు ప్రమాదం పొంచి ఉంది. కాల్వ కట్టలు పూర్తిగా దెబ్బతిని బలహీనంగా మారాయి. సిమెంట్ లైనింగ్ పూర్తిగా ధ్వంసం కావడంతో కాల్వ కట్ట కోతకు గురవుతోంది. కాల్వ కట్టల లైనింగ్ పనులకు గతేడాది రూ.15 కోట్లు నిధులు కేటాయించి టెండర్లు పిలిచారు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నాడు. వెంటనే పనులు మొదలు పెట్టాలని సంబంధిత అధికారులు సదరు కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేసినా కాంట్రక్టర్ నుండి స్పందన కరువైంది. ఈ వానాకాలం సీజన్లో బలహీనంగా ఉన్న కాల్వకట్టల ద్వారా ప్రమాదం పొంచి ఉందని ఆ మేజర్ల కింద పంట పొలాలు ఉన్న రైతులు భయం గుప్పిట్లో కాలం వెల్లదీస్తున్నారు. గత వానా కాలంలో హాలియా మేజర్ పరిధిలో వేంపాడు వద్ద తాలూకు గండిపడి వేలాది ఎకరాల పంట నష్టం వాటిల్లింది. ఆ సంఘటన ఇంకా రైతుల గుండెల్లో మెదులుతోంది. ఈ సీజన్ కు ఇంకా రెండు నెలల సమయం ఉండడం వల్ల ఈలోపు కాల్వ కట్టల లైనింగ్ పనులు పూర్తి చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే కాల్వకట్టలను పరిశీలించి అధికారులకు సమస్యను వివరించారు. అదేవిధంగా లైనింగ్ పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేఖ రాశారు.

నవతెలంగాణ -మిర్యాలగూడ

ఎడమ కాల్వ పరిధిలోని యాద్గారిపల్లి మేజర్ పరిధిలో కాల్వ కట్టలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. వేములపల్లి మండలం అన్నపురెడ్డిగూడెంచ మిర్యాలగూడ మండలం ఐలాపురం, యాద్గారిపల్లి గ్రామాల్లో ఉన్న కాల్వ కట్టలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. లైనింగ్ పూర్తిగా దెబ్బతిని కొత్తగా వేసిన లైనింగ్ కూడా కోతకు గురయ్యాయి. వీటి పరిధిలో సుమారు 5 కిలోమీటర్ల వరకు కాల్వ కట్టలు దెబ్బతన్నాయని అధికారులు చెబుతున్నప్పటికీ సుమారు పది కిలోమీటర్ల వరకు ఇదే పరిస్థితి ఉంటుందని రైతుల పేర్కొంటున్నారు. ఈ గ్రామాల పరిధిలో కాల్వ కట్టలకు మధ్య మధ్యలో పనులు చేపట్టలేదు. గతంలో వేసిన లైనింగ్ ఉండటం వల్ల వదిలేశారు. ఇప్పుడు ఆ లైనింగ్ పూర్తిగా ధ్వంసమై కోతకు గురవుతుంది. అంతేకాకుండా ఆధునీకరణ పనుల్లో భాగంగా ఇటీవల వేసిన లైనింగ్ పనులు కూడా అక్కడక్కడ దెబ్బతిన్నాయి. లైనింగ్ పూర్తిగా ధ్వంసం కావడంతో కాల్వకట్టలు బలహీనంగా మారి కోతకు గురయ్యే అవకాశం నెలకొంది. ఎడమ కాలువ పరిధిలోని నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో సుమారు 30 కిలోమీటర్ల వరకు ఇదే పరిస్థితి ఉంది.



ఆధునీకరణకు రూ.4,444 కోట్లు

నాగార్జునసాగర్ ఎడమ కాల్వ కట్ట ఆధునీకరించేందుకు 2004లో సీసీ లైనింగ్ కోసం 4,444 కోట్లు నిధులు కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదన చేయగా వాటిని పరిశీలించి ప్రపంచ బ్యాంకు ద్వారా 2009లో నిధులు మంజూరు చేశారు. ఆ సంవత్సరమే సాగర్ ఎడమ కాల్వలతో పాటు మేజర్లు, మైనర్లు ఆధునీకరణ పనులను ప్రారంభించారు. సాగర్ ఎడమ కాల్వ నుంచి ఖమ్మం టేకులపల్లి వరకు, ప్రకాశం జిల్లా లింగం గుట్ట సర్కిల్ పరిధి , నూజివీడు సర్కిల్ పరిధి వరకు పనులను చేపట్టారు. అప్పుడు పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో వాటిపై పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు కమిషన్లకు తలొగ్గి చూసి చూడనట్టుగా వదిలేశారు. దీంతో లైనింగ్ వేసిన కొన్నాళ్లకే పగుళ్లు వచ్చాయి. నిర్వహణ బాధ్యత సరిగ్గా చేయకపోవడంతో మేజర్లు ,మైనర్ల కాల్వల వద్ద ప్రమాద గండ్లు ఏర్పడ్డాయి. ఈ సీజన్లో భారీగా వర్షాలు కురిస్తే సాగునీరు అందించే బలహీనమైన ఎడమకాల కట్టలు తెగిపోయి వేలాది ఎకరాలకు పంట నష్టం వాటిల్లే అవకాశముంది. అంతేకాకుండా అనేక గ్రామాలు, కాలనీలు నీట మునిగే అవకాశం ఉంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి తక్షణమే కాల్వ కట్టల మరమ్మతుల పనులు చేపట్టాలని రైతుల కోరుతున్నారు.

కాంట్రాక్టర్ కు నోటీసులు జారీ చేశాం
ఎన్ఎస్‌పీ డీఈ సంపత్

బలహీనంగా ఉన్న, లైనింగ్ దెబ్బతిన్న కాలువ కట్టలకు మనమత్తులు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేయగా 15 కోట్లు నిధులు మంజూరు చేశారు. ఇప్పటికే టెండర్లు కూడా పూర్తి చేశాం. గత సీజన్ కి ముందే పనులు చేపట్టాల్సి ఉండగా కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికే కాంట్రాక్టర్‌కు నోటీసులు కూడా జారీ చేశాం. పనులు తొందరగా అయ్యేలా చర్యలు తీసుకుంటాం.

స్టేడియాలు, క్రీడా ప్రాంగణాల నిర్మాణం అందులో భాగమే

- సూర్యాపేటలో ఘనంగా ప్రపంచ ఒలింపిక్ రన్
- జెండా ఊపి ప్రారంభించిన మంత్రి జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

ఆటలు ఆరోగ్యానికే కాదు సమాజానికి మేలు చేకూరుస్తాయని నమ్మే నాయకుడు సీఎం కేసీఆర్ అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.ప్రపంచ ఒలింపిక్ రన్ దినోత్సవాన్ని పురస్కరంచుకుని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో ఒలింపిక్ రన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.దశాబ్ద కాలంలో క్రీడారంగంలో స్పష్టమైన మార్పు వచ్చిందన్నారు. ఆటలకు అందలమిస్తున్న ప్రభుత్వం దేశంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనన్నారు."స్టేడియాలు, క్రీడాప్రాంగణాల నిర్మాణం అందులో భాగమేనన్నారు.క్రీడా అభివృద్ధిలో దేశానికి దిక్సూచి తెలంగాణ అన్నారు.ప్రతిఒక్కరూ చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు.క్రీడల వల్ల దేహదారుడ్యంతో పాటు స్నేహ సంబంధాలు మెరుగుపడతాయన్నారు. చిన్నతనం నుంచే క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు. గ్రామ స్థాయి నుండే వివిధ విభాగాల్లో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఒలింపిక్స్ అసోసియేషన్ కన్వీనర్ నామ నర్సింహారావు, అడిషనల్ కలెక్టర్ పాటిల్ హేమంత్‌కేశవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, స్పోర్ట్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్,డీటీడీఓ శంకర్, కమిటీసభ్యులు శ్రీనివాస్, మారిపెద్ది శ్రీనివాస్,నాగిరెడ్డి, లింగయ్య, వీరయ్య, రాంచంచర్ గౌడ్,మల్లేష్,వెంకటేశ్వర్లు, అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించి డిప్యూటీ డీఎంహెచ్ఓ

- 'నవతెలంగాణ' ఎఫెక్ట్
- ఆనవాళ్లు మాయం
- నిష్పక్షపాతంగా విచారణ చేయాలని డిమాండ్
- సిబ్బందిని కాపాడే పనిలో జిల్లా వైద్యాధికారులు



నవతెలంగాణ-చివ్వెంల

మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రోగులకు పంపిణీ చేయాల్సిన మందులు దహనం చేశారు.నవతెలంగాణ దినపత్రికలో ప్రాథమిక ఆస్పత్రిలో మెడిసిన్ దహనం కథనం ప్రచురితమైంది.దీంతో బుధవారం విచారణ కోసం డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ హర్షవర్ధన్ హాస్పిటల్‌కు వచ్చే వరకు మందులను దహనం చేసిన ఆనవాళ్లను సిబ్బంది మాయం చేసి చెత్తతో కప్పిపెట్టారు.ఆనవాళ్ల మాయం చేయడం జిల్లా అధికారుల కనుసనల్లోనే, వారి ఆదేశాల మేరకే జరిగాయన్న ఆరోపణలు సర్వత్రా వినవస్తున్నాయి. డిప్యూటీ విచారణ చేపట్టి నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని చెప్పారు.కాగా గతంలో జిల్లాలో ఇలాంటి సంఘటన జరిగితే విచారణ పేరుతో కాలయాపన చేశారని, విచారణ చేయడం వల్ల మార్పు రాదని స్థానిక ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.సంఘటనకు బాధ్యులైన సిబ్బందిని కాపాడే పనిలో జిల్లా వైద్యాధికారులు పెద్దన్న పాత్ర వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ సంఘటన విషయమై ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి చొరవ తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

జీపీ కార్మికుల మహా ప్రదర్శనను జయప్రదం చేయండి

- ప్రభుత్వం స్పందించకుంటే సమ్మెలోకి
- జేఏసీ చైర్మన్ సిహెచ్.లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 24న నల్లగొండలో జరిగే జీపీ కార్మికుల మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని జేఏసీ జిల్లా చైర్మెన్ సిహెచ్. లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి పీ.వినోద్‌కుమార్, కన్వీనర్ కొండ వెంకటయ్యలు బుధవారం ఒక ప్రకటనలో కార్మికులకు పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, అర్హత కలిగిన బిల్ కలెక్టర్లకు జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ప్రమాద బీమా పీఎఫ్, ఈఎస్ఐ తదితర సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి అనేకసార్లు విన్నవించామని, అయిన చలనం లేదని దీంతో అన్ని కార్మిక సంఘాలు జేఏసీగా ఏర్పడి సమ్మెకు వెళ్లాలని నోటీసులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. అయినా ప్రభుత్వం ఇప్పటివరకు కనీసం స్పందించడం లేదని ఈ నేపథ్యంలో ప్రభుత్వం మీద మరింత ఒత్తిడి పెంచడం కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో భారీ మహాప్రదర్శనలు నిర్వహించి ప్రభుత్వానికి ఒక హెచ్చరిక పంపాలని అప్పటికి దిగిరాకపోతే జులై 6న నిరవధిక సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ఈ ప్రదర్శనలో జిల్లాలోని కార్మికులంతా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



భూ పంపిణీ ద్వారానే ఆర్థిక, సామాజిక సమానత్వం

- వేముల మహేందర్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ - భువనగిరి

భూమిలేని పేదలకు, వ్యవసాయ కూలీలకు, దళితులకు భూ పంపిణీ చేసినప్పుడే ఆర్థిక సామాజిక సమానత్వం వస్తుందని, అమరజీవి వేముల మహేందర్ స్ఫూర్తితో జిల్లా వ్యాప్తంగా భూ పోరాటాలు పోరాటాలు ఉధృతంగా నిర్వహించడానికి ప్రజలను సిద్ధం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ పిలుపునిచ్చారు. బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య భవన్‌లోఆ సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు వేముల మహేందర్ 2వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 'భూమి - సామాజిక గౌరవం' అనే అంశంపై జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా జహంగీర్ హాజరై మాట్లాడుతూవేముల మహేందర్ తన జీవితాంతంఅనేక భూమి, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, కూలీ పోరాటాలు నిర్వహించి వాటిని సాధించి పేదలకు అండగా ఉన్నాడన్నారు. ఆదిమ సమాజంలో భూములు ఆస్తులు ఎవరి సొత్తు కాదని కానీ సమాజ పరిణామ క్రమంలో భూములు, ఆస్తులు దోపిడీ దార్ల, పెట్టుబడిదారుల, భూస్వాముల తమ సొంతం చేసుకుని పేదవాళ్లను మరింత పేదవారిగా మార్చారని విమర్శించారు. ఆనాడు కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే దున్నేవాడికి భూమి అనే నినాదం తో పాటు భూసంస్కరణల చట్టం వచ్చిందన్నారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కేరళ, బెంగాల్ రాష్ట్రంలో అమలు చేయడం వల్ల ప్రతి పేదవారికి భూములు ఇవ్వడంతో ఆయా కుటుంబాల ఆర్థిక స్థితిగతులలో మార్పులు వచ్చి ఆత్మగౌరవంతో జీవిస్తున్నారని తెలిపారు. నేడు దేశంలో సెజ్‌లు, పార్కులు, రిసార్ట్స్, పరిశ్రమలు, తోటలు పేరుతో వేలాది ఎకరాల భూములను మళ్లీ భూస్వాములు, బడా పెట్టుబడిదారులు కాజేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములను భూమిలేని పేదలకు పంచాలని, పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలివ్వాలని ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి పేదలకు, వ్యవసాయ కూలీలకు, దళితులకు మిగులు భూములు పంచి, ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ పాల్గొని మాట్లాడగా. రాష్ట్ర కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ, గంగా దేవి సైదులు, జిల్లా ఉపాధ్య క్షు లు అ ం జ య్ ్య , జూకంటి పౌల్, జిల్లా సహాయ కార్యదర్శులు సిరిపంగి స్వామి, గుంటోజి శ్రీనివాస్ చారి, సల్లూరి కుమారు, కూకుట్ల చొక్కా కుమారి, జిల్లా కమిటీ సభ్యులు సిలువేరు ఎల్లయ్య, బోయ యాదయ్య, కొండాపురం యాదగిరి, బొమ్మ కంటి లక్ష్మీనారాయణ, పిట్ట రాములు, మానే సాలయ్య , సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ, గొరిగే సోములు, జిల్లా నాయకులు కొండ అశోక్, కూకుట్ల కృష్ణ, వెంకటేష్ పాల్గొన్నారు.

సైన్మరంగంలో రామన్నపేటోళ్లు

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలుగు సినిమా రంగంలో తెలంగాణ కళాకారులకు గుర్తింపు లభిస్తుండగా రామన్నపేట మండల కళాకారులు అద్భుతంగా రాణిస్తున్నారు.

- సినిమా కళా రంగంలో అద్భుతంగా రాణిస్తున్న రామన్నపేట వాసులు....
- ఈనెల 23న విడుదల కానున్న సిరిపురం కృష్ణమోహన్ 'జాగ్రత్త బిడ్డా' సినిమా



నవతెలంగాణ- రామన్నపేట

రామన్నపేట పట్టణానికి చెందిన లయన్ సాయి వెంకట్ (వెంకటేశ్వర్లు) రియల్ ఎస్టేట్ రంగంలో రాణిస్తూనే సినీ నిర్మాతగా పలు చిత్రాలను నిర్మించడంతోపాటు దర్శకుడిగా పలు చిత్రాలను రూపొందించారు. సాయి వెంకట్ కూతుర్లు నిర్మాతలుగా వ్యవహరిస్తున్న 'జయహోరామానుజ' సినిమాకు దర్శకత్వం వహించడంతో పాటు రామానుజ ప్రధాన పాత్రను ఆయన పోషిస్తున్నారు. త్వరలో సినిమాను పూర్తిచేసి విడుదల చేయనున్నారు. మండల కేంద్రానికి చెందిన అభిరామ్ (యాదగిరి స్వామి) సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ప్రోత్సాహంతో సినీ రంగ ప్రవేశం చేసి పలు సినిమాల్లో, టీవీ సీరియల్స్‌లో నటిస్తున్నారు. మండలంలోని నిదాన్‌పల్లి గ్రామానికి చెందిన నకరికంటి రమేష్, ఆయన కూతురు హిమబిందు పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషించడంతోపాటు బలగం సినిమాలో పెండ్లికూతురు తండ్రిగా రమేష్ నటిస్తూ పాటు ఆయన మాటలు విని ఆకర్షితులయ్యారు. జూనియర్ కళాశాలలో అటెండర్ గా ఉన్న ఇసాక్ అనే సినీ అభిమాని వద్ద దీక్షిత్ ఫోన్ నెంబర్ ను అడిగి తీసుకొని 2000లో హైదరా బాదులో దీక్షిత్ ను కలుసుకొని తన అభిలాషను తెలియజేశారు. దీక్షిత్ డిఎస్, చాట్ల శ్రీరాములు, దేవదాస్ కనకాల, బుర్ర సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్వర్యంలోని మీడియా వర్క్ షాప్ ఆన్ యాక్టింగ్ ఇన్స్టిట్యూట్లో చేరి శిక్షణ తీసుకున్నారు. కృష్ణమోహన్ తో పాటు అల్లరి నరేష్, వరుణ్, ఆర్యన్ రాజేశ్, శశాంక్, అనిల్ శిక్షణ పొందారు. కృష్ణమోహన్ శిక్షణ అనంతరం సుబ్బు, ఖడ్గం, అభి, ప్రేమంటే, ప్రియదర్శని సినిమాలలో చిన్న చిన్న పాత్రల్లో నటించే అవకాశం లభించింది. సంజయ్ పంజాబీ ఆధ్వర్యంలో పలు టీవీ సీరియల్స్‌లో నటిస్తూ దర్శకత్వం వహించారు. 2008లో 'లక్ష్యం' ఈ టీవీ సీరియల్‌కు పూర్తిస్థాయి డైరెక్టర్‌గా పని చేశారు. ప్రముఖ నటులు అక్కినేని నాగేశ్వరరావు, మురళీమోహన్, తనికెళ్ల భరణి, భానుచందర్ మహానటులు ఆయన దర్శకత్వంలో నటించారు. వారిని డైరెక్ట్ చేసే అద్భుత భాగ్యం తనకు కలిగిందని కృష్ణమోహన్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. 2015లో శ్రీశైలం దేవస్థానం రూపొందించిన శివ దర్శనం తెలుగు ఫిలింకు ఆయన దర్శకత్వం వహించారు. అనంతరం కొన్ని ఆర్థిక కారణాలవల్ల కొంతకాలం సినీ రంగానికి దూరమై సహారా ఎస్టేట్ వనస్థలిపురంలో నివాసం ఉంటున్నారు. ఆ సమయంలో అడిషనల్ ఎస్పీగా పనిచేస్తూ రిటైర్డ్ అయిన కరణం శ్రీకాంత్ పరిచయం కావడంతో 'జాగ్రత్త బిడ్డా' సినిమా కథ విని సినిమాను నిర్మించడానికి ముందుకు వచ్చారు. కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వం వహించి కృష్ణమోహన్ జాగ్రత్త బిడ్డా సినిమా తీస్తుండడంతో మండలంతోపాటు ఆయన స్వగ్రామమైన సిరిపురం గ్రామస్తులు, స్నేహితులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

రాణిస్తున్నారు. ఇంద్రపాల నగరానికి చెందిన మంటి లింగస్వామి జానపద కళాకారునిగా రాణిస్తూనే పోలీస్ డైరీ ఇలాంటి టీవీ సీరియల్‌లో నటిస్తున్నారు. మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తిమ్మాపురం ప్రభాకర్ రెడ్డి ఎన్టీఆర్ వీర అభిమానిగా 40 ఏండ్ల క్రితం సినీ రంగంలో ప్రవేశించి 'సన్నజాజి' అనే సినిమాలో ప్రధాన పాత్రను పోషించారు. అది విడుదలకు నోచుకోలేదు.

రేపు విడుదల కానున్న సిరిపురం కృష్ణమోహన్ 'జాగ్రత్త బిడ్డా' సినిమా

రామన్నపేట మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన బడుగు కృష్ణమోహన్ కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వం వహించిన "జాగ్రత్త బిడ్డ" సినిమా ఈనెల 23న రెండు తెలుగు రాష్ట్రాల్లో బ్రహ్మాండంగా విడుదల కానుంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆధీనంలోని ఏపీ ఫైబర్ నెట్ లో కూడ విడుదల కానుంది. దర్శకత్వం వహించడంతోపాటు ప్రధాన పాత్ర అయినా లచ్చన్న పాత్రలో కృష్ణమోహన్ అద్భుతంగా నటించి మెప్పించారు. ఇటీవల ములుగు ఎమ్మెల్యే సీతక్క చేతుల మీదుగా జాగ్రత్త బిడ్డ సినిమా టీజర్ ను రిలీజ్ చేశారు. రిలీజ్ చేసిన గంటలోనే లక్షల మంది టీజర్‌ను వీక్షించినట్లు దర్శకుడు కృష్ణమోహన్ నవతెలంగాణకు తెలిపారు.



కృష్ణమోహన్ సినీ రంగ ప్రవేశం...

మండలంలోని సిరిపురం గ్రామ పేద చేనేత కుటుంబానికి చెందిన బడుగు నరసింహ - ముత్తమ్మ ల మూడవ కుమారుడు కృష్ణమోహన్. రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న సందర్భంలో నాటక రంగ, నటులు, దర్శకులు దీక్షిత్ డిఎస్ ఒక సాహిత్య కార్యక్రమానికి రామన్నపేటకు ఇచ్చేశారు. అప్పుడు దీక్షిత్ ను కలుసుకొని దగ్గరుండి చూడడంతో



అందరూ జాగ్రత్త బిడ్డా సినిమా చూసి ప్రోత్సహించాలి- సినిమా డైరెక్టర్ కృష్ణ మోహన్

పూర్తిగా తెలంగాణ నెటివిటితో రూపొందించబడిన జాగ్రత్త బిడ్డా సినిమాను చూసి ప్రోత్సహించాలి. కూతుర్లు ఉన్న ప్రతి తల్లిదండ్రి, ప్రతి ఆడపిల్ల, అన్నదమ్ములు కుటుంబ సమేతంగా చూడదగిన సినిమా. ఆడపిల్లలు ఎంత జాగ్రత్తగా ఉండాలో, చూసుకోవాలో తల్లిదండ్రులు తెలుసుకునే సినిమా. ప్రతి ఒక్కరూ. ఈ సినిమాను చూడాలి.




అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
గురువారం 22 జూన్ 2023

జయశంకర్‌కు ఘన నివాళి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ 12వ వర్ధంతి కార్యక్రమాన్ని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం పక్కనే ఉన్న ఆయన విగ్రహానికి జడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్‌లు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆచార్య జయశంకర్ పాత్ర ఎంతో గొప్పదని, మరవలేనిదని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అభగోని రమేష్‌గౌడ్, ఏఎంసీ చైర్మెన్ చీరా పంకజ్ యాదవ్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వల్లి, జేఏసీ నాయకులు జీ. వెంకటేశ్వర్లు, సుంకరి భిక్షంగౌడ్, బీఆర్ఎస్ నల్లగొండ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, మాల శరణ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి విద్యాసంస్థపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సైదానాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ



అడ్మిషన్ పేరుతో రూ.30వేలు వసూలు చేస్తున్న సంస్కృతి విద్యాసంస్థపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదానాయక్ అన్నారు. బుధవారం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో డీఏవో రాధాకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో సంస్కృతి స్కూల్లో అడ్మిషన్ పేరుతో సంస్కృతి యజమాన్యం 30 వేల రూపాయలు వసూలు చేస్తు పాఠశాలలో పుస్తకాల పేర్లతో వేలాది రూపాయలు వసూలు చేస్తూ తల్లిదండ్రుల రక్తాన్ని తాగుతున్న విద్యాధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టికల్ 59 విద్యాహక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత నిర్బంధ విద్యకల్పించాలనే ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తున్న సంస్కృతి నారాయణ పాఠశాల యజమాన్యంపై చర్యలు తీసుకొని గుర్తింపును రద్దు చేయాలన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులను కలుపుకొని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి జగన్, టౌన్ అధ్యక్షులు వాదుద్, ఎస్ఎఫ్ఐ నాయకులు నుమాన్ మధు, అఖిల్ , కిరణ్, కిషోర్, మహేష్, కొటేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పతనం ఖాయం

- గిరిజన చైతన్య యాత్రలో జానారెడ్డి



నవతెలంగాణ-త్రిపురారం

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ పతనం ఖాయమని సీనియర్ కాంగ్రెస్ నేత, సీఎల్పీ మాజీ నాయకులు కుందూరు జానారెడ్డి అన్నారు. జైవీర్‌రెడ్డి నాగార్జున సాగర్ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన గిరిజన చైతన్య యాత్ర 8వ రోజు బుధవారం త్రిపురారం మండలం కాపువారిగూడెంకు చేరుకుంది. ఈ సందర్భంగా గిరిజన చైతన్య యాత్రలో పాల్గొన్న జానారెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండాని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేరవేర్చలేక పోయారన్నారు. ప్రజలకు రెండుపడక గదుల ఇండ్లు నిర్మించారా, నిరు పేదలకు 3 ఎకరాల భూమి పంచిపెట్టారా అని ప్రశ్నించారు. నాగార్జున సాగర్ జలాశయం నిర్మాణం చేసి లక్షలాది ఎకరాలకు సాగునీరు ఇస్తుంది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. నాగార్జునసాగర్ నియోజకవర్గం అలాగే గిరిజన తండాలో తాను చేసిన అభివృద్ధి పనులు తప్ప బీఆర్ఎస్ వాళ్ళు ఏమి అభివృద్ధి చేసారో చెప్పాలని డిమాండ్ చేశారు. జానా రెడ్డి అంటే గిరిజనుల ఆత్మబంధవును అని, వారి హృదయాల్లో ఎప్పటికీ జానారెడ్డి ఉంటాడు అని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల్ని, నాయకులను పోలీసులతో భయపెట్టేలా వ్యవరిస్తుందని విమర్శించారు. అందుకే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, జడ్పీటీసీ భారతి, మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు బిట్టు రవి, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, అనుముల వెంకట్‌రెడ్డి, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భట్టి విక్రమార్కను పరామర్శించిన దైద రవీందర్



నవతెలంగాణ-కేతెపల్లి

పీపుల్ మార్చ్ యాత్రలో అస్వస్థతకు గురైన సీఎల్పీ నాయకులు భట్టి విక్రమార్కను బుధవారం కేతేపల్లి మండల కేంద్రంలోని పాదయాత్ర శిబిరం వద్ద కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ - దైద రవీందర్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ నకిరేకల్ నియోజకవర్గ ప్రతినిధి నకిరేకంటి ఏసుపాదం, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుబ్బాక యాదగిరిరెడ్డి, ఎండీ. యూసుఫ్, అబ్దుల్ మజీద్, పందిరి సతీష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-దామరచర్ల

ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్ననాయక్ డిమాండ్ చేశారు. దామరచర్లలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలని, పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులుభర్తీ చేయాలని, ఇతరతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో చంట, సంతోష్, అశోక్, మధు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మెన్‌గా శోభారాణి

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నూతన చైర్మెన్‌గా కందాల శోభారాణి శ్రీనివాస్‌రెడ్డి నియమితులయ్యారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆమెకు నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సోమయాదగిరి, నాయకులు పెండెం సదానందం, ఎల్లపురెడ్డి సైదిరెడ్డి, దైద పరమేశం, లక్ష్మి నరసింహ స్వామి, రాచకొండ శ్రవణ్, భువనగిరి వెంకటేశ్వర్లు ఉన్నారు.

9న బీసీల రాజకీయ ప్లీనరీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

జులై9వ తేదీన హైదరాబాద్‌లో పది వేల మంది బీసీ ప్రతినిధులతో రాజకీయ ప్లీనరీ నిర్వహించనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. బుధవారం పట్టణంలోని బీసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ప్లీనరీ సమావేశంలో బీసీల రాజకీయ దశ-దిశపై చర్చిస్తామన్నారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించకుండా బీసీ డిక్లరేషన్ నమ్మి మోసపోవడానికి బీసీలు సిద్ధంగా లేరని స్పష్టం చేశారు. ప్రధాన రాజకీయ పార్టీలకు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు 60 సీట్లు ఇస్తామని విధానపరమైన నిర్ణయాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, రాంబాబుయాదవ్, వంశీ, అంజియాదవ్, రమేష్, వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మధుసూదన్‌రావుకు సన్మానం




నవతెలంగాణ-చండూరు

చండూరు మండల పరిధిలోని తుమ్మలపల్లిలోని ప్రసిద్ధ రామలింగేశ్వర ఆలయానికి పార్కింగ్ స్థలం లేకపోవడంతో ఎకరం స్థలాన్ని రాసిచ్చిన గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు యత్తపు మధు సూదన్‌రావుకు ఘన సన్మానం లభించింది. తెలంగాణ దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా ఆలయం వద్ద బుధవారం నిర్వహించిన ఆధ్యాత్మిక దినోత్సవంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కల్లుగీత కార్మిక సహకార సంస్థ చైర్మెన్ పల్లె రవికుమార్, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, అర్చకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఆయన ఊరికి ఉపకారిగా ఉంటూ చేస్తున్న సేవలను పలువురు కొనియాడారు.

చిరుజల్లులతో ఉపశమనం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



తీవ్రమైన ఎండ వేడి.. ఉక్క పోతతో నిన్నటి వరకు సతమతమైన జిల్లా ప్రజలు బుధవారం కురిసిన చిరుజల్లులతో ఉపశమనం పొందారు. వర్షంలో తడుస్తూ సేద తీరారు. ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటంతో వేడికి తీవ్రతకు తట్టుకోలేక ఉద్యోగులు, వివిధ పనుల నిమిత్తం బయటికి వచ్చేవారు. రోజు సాయంకాలం 6 గంటల సమయం అయిన చేతి రుమాలు ధరించి తమ తమ గమ్యా స్థానాలకు చేరేవారు. కాగా కురిసిన వర్షానికి వాతావరణం ఒక్కసారిగా చల్లబడడంతో జిల్లా ప్రజలు కాస్త ఉపశమనం పొందారు.

బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా వినోద్‌చారి

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్



బీఎస్పీ నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జిగా కొల్లోజు వినోద్‌చారిని నియమిస్తూ జిల్లా అధ్యక్షులు పూజారి సైదులు నియామక పత్రాన్ని అందజేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో నూతనంగా ఎన్నికైన వినోద్‌చారి మాట్లాడుతూ..తన నియామకానికి సహకరించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు, జిల్లా నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో నీలగిరి గడ్డపై నీలి జెండా ఎగరవేస్తామని పేర్కొన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశిస్తే నల్లగొండ నియోజకవర్గ బరిలో దిగి పోటీ చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు రైతుబంధు ఇవ్వాలి

- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ రాష్ట్రంలో అధిక శాతం కౌలు రైతులే వ్యవసాయాన్ని చేస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రైతు బంధు పథకాన్ని కౌలు రైతులకు వర్తింపజేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం లక్ష రూపాయల రుణమాఫీని చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ మురళీమోహన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చలేదని, కేవలం 25 వేల రూపాయలు రుణమాఫీని చేసి చేతులు దులుపుకుందని, వెంటనే రుణమాఫీ లక్ష వరకు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో తప్పులు చోటుచేసుకున్నాయని తద్వారా బడుగు బలహీన వర్గాలు, సన్నకారు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధరణిలో తప్పుల కారణంగా దళారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు రైతులను కోర్టుల చుట్టూ తిప్పుతూ, ఆర్థికంగా నష్టపరిస్తున్నారని పేర్కొన్నారు. ధరణి పేరుతో రైతుల భూములు ఉన్నవారికి లేనట్టుగా లేని వారికి ఉన్నట్టుగా నమోదు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని వెంటనే ధరణిలో ఉన్న లోపాలను సరిచేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయం చేసే ప్రతి కౌలుదారుడు నీ గుర్తించి రైతు బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఐతరాజు నరసింహ, రజక సంఘం జిల్లా అధ్యక్షులు చెరుకు పెద్దులు సిఐటియు జిల్లా నాయకులు చింతపల్లి బయన్న, గోపాల్ సూర రాములు మల్లయ్య పాల్గొన్నారు.



చిట్యాలటౌన్ : ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించి రెగ్యులర్ రైతులకు ఇచ్చే సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. చిట్యాల తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జె.శ్రీనివాస్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహ, వివిధ ప్రజా సంఘాల నాయకులు పామనుగుల అచ్చాలు, నారబోయిన శ్రీనివాసులు, రుద్రారపు పెద్దలు, పల్లపు పెంటయ్య ఇద్దయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధితో పాటు ఆధ్యాత్మికతను జోడించిన ఘనత సీఎం కేసీఆర్‌దే

- చాయా సోమేశ్వరాలయంలో ఆధ్యాత్మిక దినోత్సవం
- పాల్గొన్న మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

తెలంగాణ అభివృద్ధితో పాటు ఆధ్యాత్మికతను జోడించి సాధించిన రాష్ట్ర అభివృద్ధికి దార్శనికుడు సీఎం కేసీఆర్ అని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని పానగల్ ఛాయా సోమేశ్వర ఆలయంలో ఆధ్యాత్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మహా రుద్రాభిషేకం, పాశుపత హోమ సహిత రాజ శ్యామల యాగంను నిర్వహించారు. మంత్రి జగదీశ్‌రెడ్డికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదంలతో పాటు ఆశీర్వచనం అంద చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 2014 కు ముందు 20 నుండి 40



సంవత్సరాల వెనుకకి వెళ్ళినట్లయితే రాష్ట్రంలో అల్లకల్లోల పరిస్థితులు ఉండేవన్నారు. వందల, వేల సంవత్సరాలకు పూర్వం నిర్మింపబడిన దేవాలయాలు ఆనాటి పాలకుల పూర్తి నిర్లక్ష్యం, నిరాదరణ కారణంగా శిథిలావస్థకు చేరుకొని ధూప దీప నైవేద్యాలకు నోచని పరిస్థితి ఉందని అన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక దేవాలయాల స్థితిగతులు మారాలి, ఆధ్యాత్మికత పెంపొందాలి, ప్రజలు బాగుండాలి అని ముఖ్యమంత్రి హిందువుల దేవాలయాలతో పాటు ఇతర మత ఆచారాలను, సాంప్ర దాయాలను గౌవరించి అభివృద్ధితో పాటు ఆధ్యాత్మికతను జోడించారన్నారని తెలిపారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ..ఛాయా సోమేశ్వర దేవాలయం శిథిలావస్థలో ఉంటే దానికి పూర్వవైభవం తేవడానికి కృష్ణ పుష్కరాలలో భాగంగా జిల్లా మంత్రి చొరవతో నాలుగు కోట్ల రూపాయలతో దేవాలయం అభివృద్ధి, కోనేరు నిర్మాణం చేసినట్టు తెలిపారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోనే దేవాలయాల అభివృద్ధి సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ధూపదీప నైవేద్యాల కింద నల్లగొండ నియోజకవర్గంలో ఎంపికైన 26 దేవాలయ అర్చకులకు ఆర్థిక సాయం మంజూరు ఉత్తర్వులను మంత్రి చేతుల మీదుగా అందించారు. అదేవిధంగా వేద పాఠశాలకు, బ్రాహ్మణ పరిషత్తు భూ కేటాయింపు చేసిన ఉత్తర్వులను మంత్రి చేతుల మీదుగా వేద పాఠశాల నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ పంకజ్‌యాదవ్, మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, ఆలయ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, దేవాదాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్లు బుర్రి రజిత, ఆలకుంట్ల రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే రవీంద్రకుమార్

పెద్దఅడిశర్లపల్లి : తెలంగాణ ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని దశదిశలా చాటేలా పుణ్య క్షేత్రాలను అభివృద్ధి చేస్తున్న మహనీయుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా మండలంలోని కోదండపురం గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే యజ్ఞంలో పాల్గోన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ యెల్గూరి వల్లపు రెడ్డి, ఆలయ కమిటీ చైర్మెన్ ముచ్చర్ల ఏడుకొండలుయాదవ్, తహశీల్దార్ లాల్ బహుదూర్, ఎంపీడీఓ మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తోటకురి పరమేష్‌యాదవ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మునగాల అంజిరెడ్డి, అర్వపల్లి నర్సింహ, రేటినేని ముత్యపురావు, రంగారెడ్డి, లచ్చి రెడ్డి, బొడ్డుపల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ జామే మసీదులో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కర్ణ అనూష శరత్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, నియోజకవర్గం ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ అబ్బాస్, మున్సిపల్ వైస్ చైర్మెన్ మంద రఘువీర్ భిన్ని, కో ఆప్షన్ మెంబర్ షేక్ బషీర్, పిడి. రాజ్ కుమార్, నాయకులు షేక్ అన్వరోద్దీన్, హర్షద్, షేక్ సలీం, హజి, ఏక్బల్, షకీల్, సుభాని, సర్వర్, షబ్బీర్, మసీదు కమిటీ సభ్యులు, అధికారులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

చండూరు : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చండూరు మండలంలోని తుమ్మలపల్లిలో పురాతనమైన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మునుగోడు నియోజకవర్గ ఆధ్యాత్మిక దినోత్సవ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్‌గౌడ్, చండూరు ఎంపీపీ పల్లె కళ్యాణి రవి కుమార్‌గౌడ్, చండూరు మునిసిపాలిటీ చైర్పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, మాల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ జగదీశ్వర్, నారాయణపురం జడ్పీటీసీ వీరమల్ల బానుమతి వెంకటేశ్‌గౌడ్, పూజలు నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో ఎంపీటీసీలు పల్లె వెంకన్నగౌడ్, పెందోటి వెంకన్నయాదవ్, పోలగోని సైదులుగౌడ్, సర్పంచ్‌లు కూర్పాటి రాములమ్మ, పల్లె వెంకటేశంగౌడ్, నల్ల లింగయ్యయాదవ్, కౌన్సిలర్లు అన్నపర్తి శేకర్, గుంటి వెంకటేశం, పాల్గొన్నారు.

మిర్యాలగూడ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకల్లో భాగంగా బుధవారం నియోజకవర్గ వ్యాప్తంగా తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని మెయిన్ బజార్‌లోని శివాలయం, వినోభా నగర్‌లోని జీవమార్గం పార్థాన మందిరంలో, వాడపల్లి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ మీనాక్షి అగస్త్యేశ్వర ఆలయం నందు నిర్వహిచిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు, మెయిన్ బజార్ నందు గల పెద్ద మస్జిద్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలల్లో శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు, తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ జిల్లా వైస్ చైర్మెన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఉమ్మడి రాష్ట్ర ఉర్దూ అకాడమి మాజీ డైరెక్టర్ ఎండీ.యూసుఫ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, జెడ్పీటీసీ లలిత హతిరం,



ఎంపీపీ నూకల సరళ హనుమంత్‌రెడ్డి, ధీరావత్ నందిని రవితేజ, వాడపల్లి ఆలయ చైర్మెన్ కొందుటి సిద్దయ్య, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, పాక్స్ చైర్మన్ వేలిశెట్టి రామకృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యం.డి మక్దూం పాషా, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డ్ ఇంఛార్జ్లు, ఎంపిటిసిలు, ఉప సర్పంచ్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డ్ మెంబర్లు, ముస్లిం మతపెద్దలు, మైనారిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాలకు మహర్దశ

కేతెపల్లి : తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో దేవాలయాలకు, అన్ని మైనారిటీల ప్రార్థన మందిరాలకు మసీదులకు, చర్చిలకు, మహర్దశ చేకూరిందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఇనుపాముల గ్రామంలోని శ్రీ పచ్చల సోమేశ్వర స్వామి దేవాలయంలో స్వామీ వారి అభిషేక కార్యక్రమంలో నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ఒకనాడు ఆధ్యాత్మికతకు ఆలవాలంగా వెలుగు వెలిగిన దేవాలయాలు, మసీదులు, చర్చిల్లో సమైక్య పాలనలో చీకట్లు అలుముకున్నాయని, పట్టించుకునే పాలకులు లేక ప్రాశస్త్యాన్ని కోల్పోయే స్థితికి చేరుకున్నాయని తెలిపారు. కానీ, స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలయాలకు పునర్జీవం పోశారని, చిన్న గుడి నుంచి పెద్ద ఆలయాల వరకు ధూపదీప నైవేద్యం పథకాన్ని వర్తింపజేస్తూ వెలుగులు నింపుతున్నారని వెల్లడించారు. నకిరేకల్ నియోజకవర్గ పరిధిలో 27 ఆలయాలలో దూప దీప నైవేద్య పథకంఅమలు అవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి కేతపల్లి జెడ్పిటిసి బొప్పని స్వర్ణలత సురేష్ కేతేపల్లి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు బడుగుల శ్రీనివాస్ యాదవ్ నకిరేకల్ జెడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్‌చల్ల కృష్ణారెడ్డి మరియు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఇనుపాముల గ్రామ సర్పంచ్ జాల వెంకట రెడ్డి, శివాలయం చైర్మన్ కానుగు యాదగిరి గౌడ్, ఉప సర్పంచ్ చింతలూరు గోపాల్ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల రాగిణి కేతేపల్లి మండల ఉపాధ్యక్షులు బొజ్జ అరవింద్ ,తదితరులు పాల్గొన్నారు.

మసీద్‌లో దుకాణ సముదాయ నిర్మాణానికి కృషి

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణం మెయిన్ బజార్ పెద్ద మస్జిద్‌లో దుకాణ సముదాయ నిర్మానానికి నిధులు మంజూరు చేయించేందుకు తనవంతు కృషి చేస్తానని శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం ఆయన మస్జీద్‌ను సందర్శించి ప్రార్థనల్లో పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా అన్ని మతాల ప్రార్థన మందిరాలను సందర్శించి వారితో మమేకమై ప్రార్థనలు చేయాలని సలహాలు ఇవ్వడం, సర్వ మతాలను ఆదరింపుకు నిదర్శనమన్నారు. పెద్ద మస్జీద్ ప్రస్తుత దుకాణ సముదాయం శితిలావస్థలో ఉన్నందున మస్జీద్ నిర్వహణ ఇబ్బంది కరంగా ఉందని మస్జీద్ కమిటీ అధ్యక్షులు ఎండీ. మహమూద్, సభ్యులు ఎండి. అస్లాం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా అంచనాలు, ప్లాన్ సిద్ధం చేస్తే రాష్ట్ర ప్రభుత్వంగాని వక్ఫ్ బోర్డు నుండి నిధులు మంజూరు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం భాస్కర్‌రావు, భార్గవ్, విజయసింహారెడ్డిలను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్, ఆగ్రోస్ రాష్ట్ర చైర్మెన్ తిప్పన విజయ సింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ కుర్ర విష్ణు, కౌన్సిలర్లు ఎం.ఎ.సలీం, ఉదయ భాస్కర్, ఇలియాస్, మునిసిపల్ మాజీ వైస్ చైర్మెన్ మగ్దుం, కుందూరు వీర కోటిరెడ్డి, మస్జిద్ కమిటీ అధ్యక్షులు మహిమూద్ అలీ, సీనియర్ జర్నలిస్టులు ఖాజా హమీద్‌ఉద్దీన్, ఎండీ.అస్లం, అర్షద్, ముఫ్తీలు ఎండి.ఇమ్రాన్, ఎండి.రియాజ్, ఎండి.ఉమర్ అఖిల్, మౌలానా జావెద్ , టిఆర్ఎస్ నాయకులు గుడిపాటి సైదులు బాబు, శ్రీనివాస్ యాదవ్, సైదులు యాదవ్, ఏడుకొండలు, సైదులు బాబు, వహీద్, రేపాల రమేష్, అల్లాని రమేష్, ఎండి.షోయబ్, ఎండి.గయాస్, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, సమీఖాద్రి, అర్షద్ ఖాన్, షేక్ అహ్మద్, అహ్మద్ చావుష్, ఎండి.ఫయాజ్, ఎండి జహంగీర్, ఎండి.అయాజ్, ఎండీ.నాహీద్, ఆరిఫ్‌అలీ, ఎండి.రఫీ, ముజీబ్, యూసఫ్ జిలాని, ఎంఎ. ఖాదర్, జానీ పాల్గొన్నారు.

నేటి నుండి ఆసరా పింఛన్ల పంపిణీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల అందించే వృద్ధాప్య, వితంతు, వికలాంగుల, చేనేత, గీత, పింఛన్లను తపాలా శాఖ ద్వారా నేటి నుండి ఈనెల 29వ తేదీ వరకు పంపిణీ చేయనున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారిని కాలిందిని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పింఛన్‌దారులు సూచించిన తేదీలోగా పింఛన్లను పొందాలని తెలిపారు.

లక్షలోపు రుణాన్ని వడ్డీతో సహా మాఫీ చేయాలి

నవతెలంగాణ-దామరచర్ల



లక్షలోపు పంట రుణాన్ని తక్షణమే వడ్డీతో సహా మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో దామరచర్ల తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు ఎల్.ఎర్రనాయక్ మాట్లాడుతూ ఎన్నికల ముందు లక్ష లోపు రుణమాఫీ చేస్తానని కేసీఆర్ హామీ ఇచ్చారని తెలిపారు. అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్నా పూర్తి స్థాయిలో రుణమాఫీ జరగలేదన్నారు. 95 వేల లోపు పంట రుణాలు మాఫీ అయినట్లు పాలకులు చెబుతున్నప్పటికీ 50 వేల లోపు పంట రుణాలు మాఫీ కాలేదని చెప్పారు. మాఫీ చేసిన మొత్తం వడ్డీలకే సరిపోలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే లక్షలోపు రుణాలను ఒకేసారి వడ్డీతో సహా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు కొత్త రుణాలు ఇచ్చే విధంగా బ్యాంక్ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. అనంతరం తహశీల్దార్ గణేశ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కోటిరెడ్డి, గిరిజన సంఘం నాయకులు పాపా నాయక్, వినోద్, సీఐటీయూ నాయకులు దయానంద్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో నూతనంగా నిర్మించిన హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్‌ను అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా బుధవారం ఆ గ్రామ సర్పంచ్ బద్దం వరలక్ష్మి రామిరెడ్డి, అమ్మనబోలు హోమియోపతి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ముబీనా పర్వీన్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ జోత్స్న ఉపసర్పంచ్ జాన్‌రెడ్డి, నాయకులు సత్తయ్యగౌడ్, కొమ్మగిరి, తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి సర్వేను సమగ్రంగా చేపట్టాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఇంటింటి సర్వే కార్యక్రమానికి సమగ్రంగా చేపట్టాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు.ఓటర్ల జాబితా రూపుకల్పన, ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.బుధవారం సూర్యాపేటలోని పద్మశాలి భవన్ రోడ్ (పీఎస్ఆర్ రోడ్డు) పోలింగ్‌స్టేషన్ నెంబర్ 103 పరిధిలోగల ఓటర్లను ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్ బంగారు పద్మను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ బూత్ స్థాయిలో 1137 ఓటర్లు ఉన్నారని, ఇంటింటి ఓటర్ సర్వే 90 శాతం పూర్తి చేశానని పద్మ వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ జాబితాలో మార్పులు,చేర్పులు ఓటర్ కార్డులలో సవరణ మొదలు అంశాలపై నివేదికలను ఈఆర్ఓ నెట్ ద్వారా సమర్పించాలని తెలిపారు. ఓటరు సవరణలో వచ్చిన దరఖాస్తులు వాటిపై తీసుకొని చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు.సూర్యాపేటలోని కృష్ణకాలనీ గల పీఎస్ నెంబర్ 44 నందు గల అవసరమగు మౌలికవసతులను పరిశీలించారు.సూర్యాపేట మండల స్థాయిలో లొకేషన్ మార్చాల్సినవని, 2 పోలింగ్ కేంద్రాల పేరు మార్పులను అలాగే 1500 ఓటర్ల కంటే ఎక్కువ ఉన్న రెండు పోలింగ్‌స్టేషన్లను,అదనంగా ఏర్పాటు చేయాల్సిన పోలింగ్‌స్టేషను గురించి తహసీల్దార్ వెంకన్న కలెక్టర్‌కు వివరించారు.ఆయన వెంట తహసీల్దార్ వెంకన్న, సిబ్బంది ఉన్నారు.



కళాశాల అధ్యాపకునికి పురస్కారం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథపాలకుడిగా విధులు నిర్వహిస్తున్న పి.నాగరాజుకు జిల్లా ఉత్తమ అధ్యాపకులుగా ప్రతిభ పురస్కారం లభించింది. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని విద్యా దినోత్స వాలు సందర్భంగా కలెక్టర్ వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహి ంచిన కార్యక్రమంలో మంత్రి జగదీశ్‌రెడ్డి పురస్కారాన్ని అంద జేశారు.కళాశాలలో న్యాక్ సమన్వయకర్తగా వ్యవహరించి కళాశాలకు న్యాక్ బీ గ్రేడ్ రావడానికి కృషిచేసి కళాశాల అభివృద్ధికి తోడ్పడునందుకు ఈ అవార్డు లభించింది. కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జున్‌రెడ్డి నాగరాజును ప్రత్యేకంగా అభినందించారు. అవార్డు గ్రహీత నాగరాజు మాట్లాడుతూ ఈ అవార్డుతో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. కళాశాల అభివృద్ధికి మరింత కృషిచేసి అత్యున్నత స్థానంలో నిలబెడతామన్నారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, అభినందించారు.



ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యాబోధన

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు కృషి చేయాలని ఎంపీటీసీ చెరుకు సృజన పరమేష్ అన్నారు. బుధవారం తుంగతుర్తి మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన విద్యా సంవత్సరానికి గాను విద్యార్థులకు నూతన పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొండగడుపుల యాకయ్య, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలను గురుకుల పాఠశాలలో మార్చాలి

నవతెలంగాణ హుజూర్‌నగర్

రాష్ట్రంలో ప్రభుత్వం ఆధీనంలో నడుస్తున్న పాఠశాలలన్నింటిని కూడా గురుకుల పాఠశాలలుగా మార్చి పాఠశాలల్లో అన్ని రకాల వసతులు కల్పించాలని జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి బాదే నర్సయ్య డిమాండ్ చేశారు. బుధవారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు.నేడు చదువులు అంగట్లో సరుకులుగా మారాయ న్నారు.ఎల్‌కేజీ నుండి రూ.లక్షలు ఫీజుల రూపంలో వ్యయం చేయా ల్సి వస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీ పెరిగిపోయిందని ఫీజుల పేరుతో విద్యార్థుల నుండి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం తమకు ఏమీ తెలియనట్లు నటిస్తుందన్నారు.ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో కళాకారులు వీరబాబు, వీరస్వామి ,సుధాకర్, సుగుణమ్మ పాల్గొన్నారు.



ఆటో డ్రైవర్ కుటుంబానికి అండగా శ్రీలతరెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మున్సిపాలిటీ చెందిన మన్యం రమేష్(ఆటో డ్రైవర్) ఇటీవల మరణించగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి బుధవారం వారి స్వగృహానికి వెళ్లి రమేశ్ కుటుంబసభ్యులను పరామర్శించారు.మృతుని చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.పిల్లల చదువులకు ఆర్థికంగా తన వంతు సహాయం అన్ని వేళాలా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ తాళ్లూరి సాయి, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, గంట సైదులు,బుడిగె చంద్రయ్య, వల్లకొండ హరిబాబు,షేక్ ఇస్తియాక్, నిగిడాల శేఖర్, షేక్ఇంతియాజ్, కొమ్మరాజు వెంకట్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతను అభివృద్ధిలో భాగస్వామ్యం చేసిన కేసీఆర్

- గాంధీజీ కలలను నిజం చేసిన నేత కేసీఆర్
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ఆధ్యాత్మికతను అభివృద్ధిలో భాగస్వామ్యం చేసిన ఏకైక నాయకుడు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.తెలంగాణ ఏర్పాటై తొమ్మిదేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలో ఆధ్యాత్మిక దినోత్సవ సంబురాలు నిర్వహించారు.మంత్రి జగదీశ్‌రెడ్డి క్యాంపు కార్యాలయం ఆవరణలో జరిగిన వేడుకలలో ముందుగా హిందూ, ముస్లీం, మైనార్టీ పెద్దలు బీ ఆర్ఎస్ ప్రభుత్వ క్షేమాన్ని కోరుతూ సర్వమత ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ స్వరాష్ట్రంలో అన్ని మతాలు, వర్గాలకు ప్రాధాన్యం లభిస్తున్నదని,సనాతన ధర్మ పరిరక్షకుడిగా ముఖ్యమంత్రి కేసీఆర్ సంస్కృతీ సంప్రదాయాలకు పెద్దపీట వేశారన్నారు.హిందూ, ముస్లిం, క్రిస్టియన్ అనే తేడా లేకుండా సంక్షేమపథకాలు అమలు చేస్తున్నా రన్నారు.ఆలయాలను సరికొత్తగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు.మసీదులు, చర్చిలకు ఆధునిక హంగులద్దేందుకు నిధులు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు.యాదగిరిగుట్ట ఆలయాన్ని చరిత్రలో నిలిచిపోయేలా ఇల వైకుంఠంగా సర్వాంగ సుందరంగా మార్చారన్నారు. ధూప, దీప నైవేద్య పథకంతో ఆలయాలకు పూర్వ వైభవం తీసుకురావడంతోపాటు అర్చకులు,



ఉద్యోగులకు సకాలంలో వేతనాలు అందిస్తున్నారన్నారు.మౌలానాలు, పాస్టర్లకు అదే స్థాయిలో గౌరవ భృతి ఇస్తున్నారని తెలిపారు.బ్రాహ్మణ పరిషత్ ద్వారా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు.విదేశీ విద్య అభ్యసించేలా పేద బ్రాహ్మణ పిల్లలకు అవకాశం కల్పిస్తున్నారని తెలిపారు. మైనార్టీలకు చెందిన ప్రార్థనా మందిరాల్లో వసతులు, ఇతరసౌకర్యాల కల్పనకు నిధులు మంజూరు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్,కలెక్టర్ వెంకట్రావు,జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్,మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- ఎస్పీ రాజేంద్రప్రసాద్

నవతెలంగాణ-మఠంపల్లి

సరిహద్దుల్లో ఉన్న పోలీసు అధికారులు సమనవ్వయంతో పనిచేయాలని ఎస్పీ ఎస్.రాజేంద్రప్రసాద్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు 2023కు సంబంధించి త్వరలో జరగనున్న ఎన్నికల సందర్భంగా బుధవారం అంతర్రాష్ట్ర సరిహద్దు పోలీసు అధికారులతో మండలంలోని ఎన్‌సీఎల్ ఫ్యాక్టరీ కాన్ఫరెన్స్‌హాల్‌లో సమన్వయసమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి పరిరక్షణ ధ్యేయంగా సరిహద్దు పోలీసుఅధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలి,నిర్వహణ,తనిఖీలు,కేసునమోదు గంజాయి, మద్యం,బెల్లం,నకిలీ విత్తనాల వంటివి సరిహద్దులు దాటకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు.పాతనేరస్తుల వివరాలు ఇంటలిజెన్స్ సమాచారం ఎప్పటికప్పుడు ఒకరికొకరు తీసుకోవాలన్నారు.అనంతరం సమావేశంలో చర్చించిన ఎజెండాఅమలుకు కావాల్సిన ప్రణాళికను పరిశీలించారు.ఈసమావేశంలో ఉమ్మడి జిల్లాకు చెందిన కోదాడ డీఎస్పీ



వెంకటేశ్వర్‌రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా, పలనాడు జిల్లాలకు చెందిన నందిగామ డీఎస్పీ జనార్దన్‌నాయుడు, సత్తనపల్లి డీఎస్పీ ఆదినారాయణ, గురజాల డిఎస్పీ అప్పలరాజు,సూర్యాపేట జిల్లా స్పెషల్ బ్రాంచ్ సీఐ శ్రీనివాస్, డీసీఆర్బీ సీఐ నర్సింహ, హుజూర్‌నగర్ సీఐ రామలింగారెడ్డి, మఠంపల్లి ఎస్సై బాలకృష్ణ, సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు మొత్తం 30 మంది అధికారులు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలివ్వాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు వెంటనే ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.గతంలో ప్రభుత్వాలు ఇండ్ల స్థలాలకు ఇచ్చిన వాటిలో నేడు శ్మశానవాటికలకు, హరితహారం కోసం మొక్కలు పెంచడం చేస్తుందన్నారు. కానీ అవి పేదల ఇండ్ల కోసం ఇచ్చిన స్థలాలు కావున వెంటనే పేదవారిని



గుర్తించి వారికి ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్లను నిర్మింపజేయాలని కోరారు.గ్రామాలలో ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని అర్హత కలిగిన వారికి పింఛన్లు ధరణిలో లోపాల వలన పట్టాలు ఆగిపోయాయని దాని వలన చిన్న రైతులు రైతుబంధు పొందలేకపోతున్నారని తెలిపారు.వెంటనే సవరించి పట్టాలు చేయాలని కోరారు. ప్రతిదరఖాస్తుదారుని రూ.లక్ష ఇస్తానని ప్రభుత్వం అనడంతో చాలా మంది దరఖాస్తు చేస్తున్నారని తెలిపారు.సర్వర్లు ఆగిపోవడంతో ఆదాయ, కుల ధృవీకరణపత్రాలు అందరికి అందలేదన్నారు. దీంతో గడువు పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్‌రెడ్డి,మండలకార్యదర్శులు కడియంకుమార్, ఉప్పలయ్య, ప్రజాసంఘాల నాయకులు సోమయ్య,భిక్షమయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో కార్యకర్తకు గుర్తింపు లేదు

- త్వరలో కాంగ్రెస్‌లోకి
- మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పెద్దిరెడ్డి రాజా

నవతెలంగాణ-సూర్యాపేట

కార్యకర్తకు నాయకుడి నుండి గుర్తింపు లేని దగ్గర ఉండలేమని, కార్యకర్తను పట్టించుకోని ఏ నాయకుడు సమర్థవంతమైన నాయకత్వాన్ని అందించలేడని మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పెదిరెడ్డి రాజా అన్నారు.బుధవారం స్థానిక తన నివాసంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శెనగాని రాంబాబుగౌడ్, బీఆర్ఎస్ మాజీ మండలఅధ్యక్షులు మోదుగు నాగిరెడ్డి, భాషపంగు భాస్కర్, నేరెళ్ల మధుగౌడ్‌లతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీలో కార్యకర్తకు ప్రాధాన్యత లేదని కనీసం మంత్రి కార్యకర్తను గుర్తించే పనిలో లేడని వారు అన్నారు. టిఆర్ఎస్ పార్టీలో చేరిన నాటి నుండి తనకు తగిన ప్రాధాన్యత లేదని, క్యాంప్ ఆఫీసుకు తాను ఎందుకు రావడం లేదని కనీసం ఒక్కరోజైనా తనకు మంత్రి నుండి ఫోన్‌కాల్ రాలేదని వాపోయారు.మున్సిపల్ ఎన్నికలలో కౌన్సిలర్ స్థానాలు కనీసం చైర్మెన్‌ను ఎన్నుకోలేని స్థితిలో గెలిచారని ఇండిపెండెంట్ల కొనుగోలుతో



సూర్యాపేట మున్సిపల్ చైర్మెన్ పదవిని బీఆర్ఎస్ చేజిక్కించుకుందని తెలిపారు.ఆ తర్వాత ప్రకటించిన మండల కమిటీలను గాని, సూర్యాపేట పట్టణ కమిటీలలో గాని ప్రాధాన్యత క్రమం లేకుండా ఒక సీనియర్ నాయకుడైన తనను కూడా సంప్రదించకుండా ఒంటెద్దు పోకడతో కమిటీలు వేశారని ఆరోపించారు.తనను నమ్ముకున్న అనుయాయులకు మొండి చేయి చూపారని ధ్వజమెత్తారు.తాను 35 ఏండ్లకుపైగా టీడీపీలో కొనసాగానని 19 ఏండ్ల వయస్సులో సూర్యాపేట నియోజకవర్గంలో టీడీపీ జెండా పట్టుకుని ఒకటే పార్టీలో అన్ని ఏండ్లపాటు పనిచేశానని గుర్తు చేశారు.మాజీ సీఎం చంద్రబాబునాయుడు పేరు పెట్టి పిలిచేస్థాయికి ఎదిగినందుకు సంతోషించా నన్నారు.తెలంగాణలో టీడీపీ బలహీనపడడంతో తాను మంత్రి జగదీశ్‌రెడ్డి నాయకత్వంలో బీఆర్ఎస్‌లో చేరానని తెలిపారు.అప్పటి నుండి ఇప్పటివరకు మంత్రి ఒక్కరోజైనా పిలిపించుకుని సలహాలుగానీ, సూచనలు గానీ స్వీకరించలేదన్నారు.ఈ విషయం తననెంతో బాధించి ందన్నారు.పార్టీలో చేరినంత మాత్రాన ఎదురెళ్లి నమస్కారం పెట్టి ఉత్తిచేతులతో కూర్చో వాల్సిందేనని వాపోయారు. తాను ఏ పార్టీలో ఉన్న ఏ పని అప్పగించినా కష్టపడి పనిచేసి సక్సెస్ సాధించేవరకు విశ్రమించానని, అలాంటిది తనకు బీఆర్ఎస్‌లో ప్రాధాన్యత తగ్గిందని వాపోయారు. తాను త్వరలో కాంగ్రెస్‌లో చేరుతానని తెలిపారు.ఆ పార్టీ తనకు రేవంత్‌రెడ్డి బాస్ అని, ఆయన నాయకత్వంలో కాంగ్రెస్‌లో చేరి పార్టీ విజయానికి కృషి చేస్తానని తెలిపారు.త్వరలో నియోజకవర్గ వ్యాప్తంగా భారీ స్థాయిలో ప్రజాప్రతినిధుల చేరిక ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో పెద్దిరెడ్డి కల్యాణ్,సాజిద్‌ఖాన్, మాజీ కౌన్సిలర్ కొండ గడుపుల సూరయ్య, మాజీ సర్పంచ్ దున్నబాబు, గోపగాని గిరిగౌడ్, రాపర్తి వెంకటేశం,రాపర్తి సురేష్‌గౌడ్, రాచకొండదేవయ్య, ధరావత్ దస్రు, ఎలుగూరి రవి,ఎలుగూరి వెంకన్న, గుణగంటి మధు, కొండారాజేష్,సలిగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ నుంచే ప్రకృతి వ్యవసాయం ప్రారంభించాలి

నవతెలంగాణ-అనంతగిరి

ప్రస్తుత వానకాలం సీజన్ నుంచే ప్రతి రైతు కూడా తమ కుటుంబాల కోసం ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపయ్య కోరారు.బుధవారం మండలపరిధిలోని చనుపల్లి, పాలారం, పాలారంతండా, కిష్టాపురం గ్రామాల్లో చేపట్టిన ప్రకృతి వ్యవసాయంపై రైతు చైతన్య యాత్రలో కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామాల్లో నిర్వహించిన ప్రత్యేక రైతుల సమావేశంలో మాట్లాడారు.గ్రామాలతో పాటు పట్టణంలో కూడా రోజురోజుకు రోగుల సంఖ్య పెరుగుతుందన్నారు.అనేక మంది మృతి చెందుతున్నారని, ,దానికి కారణం మనం నిత్యం తినే ఆహారమేనన్నారు.పంటలకు విపరీతంగా రసాయన ఎరువులు, పురుగుమందులు, తెగుళ్ళమందులు, కలుపుమందులు విపరీతంగా ఉపయోగించడంతో రోగుల సంఖ్య పెరుగుతుందన్నారు.అలాగే భూసారం కూడా పూర్తిగా దెబ్బతింటుందని,దీంతో భవిష్యత్‌లో మానవునిమనుగడ ప్రశ్నార్థక మవుతుందని తెలిపారు.ప్రతిరైతు నేలతల్లిని కాపాడుకుంటూ, తమ కుటుంబాలు కూడా ఆరోగ్యంగా ఉండాలని కోరారు.భూసారసంరక్షణకు సేంద్రియఎరువులైన పశువులపెంట ఉపయోగించాలని, పచ్చి



రొట్టెఎరువులైనా జీలుగ, పిల్లిపెసర, జనుము చల్లుకోవాలన్నారు.జీవామృతం, ఘనజీవామృతం తయారీ విధానంతో పాటు, సహజసిద్ధంగా పంటలపై ఆశించే చీడపీడల నివారణ కోసం ద్రావణాల తయారీపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో చనుపల్లి అభ్యుదయ రైతు ఏలేటి వెంకటేశ్వర్‌రెడ్డి, కళ్ళెంకృష్ణారెడ్డి, రాంబాబు, రైతులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ప్రిన్సిపాల్‌గా నాగు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని కేఆర్ఆర్ డిగ్రీ కళాశాల అభివృద్ధికి ఉత్తమ సేవల తోడ్పాటును అందించినందుకు గాను ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. నాగు జిల్లా నుంచి ఉత్తమ ప్రిన్సిపాల్‌గా అవార్డును మంత్రి జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, బంధువులు, తోటి మిత్రులు బుధవారం అభినందించారు.





రైతు రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

2018 ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా రైతులకు ఇచ్చిన రుణాలను వెంటనే మాఫీ చేయాలని రైతుసంఘం రాష్ట్ర జిల్లా అధ్యక్షుడు కంబాలశ్రీనివాస్ డిమాండ్‌చేశారు.బుధవారం పట్టణ పరిధిలోని గోవిందపురంలో రాష్ట్ర రైతుసంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.లక్ష రూపాయల రుణానికి రూ.60 వేల వడ్డీ అయ్యిందన్నారు.ఈ పూర్తిస్థాయి అసలు వడ్డీని ప్రభుత్వ మాఫీ చేయాలని కోరారు.ఖరీఫ్‌లో నూతన రుణాలు ఇవ్వాలని కోరారు. పంట నష్టపరిహారం చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, రైతుసంఘం నాయకులు జెడ వెంకన్న,కంచర్ల నర్సిరెడ్డి, వెంకటనర్సిరెడ్డి, చిన్న నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలయాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- డీవైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు జె.నర్సింహారావు

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు జె.నర్సింహారావు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలని, నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలనికోరారు.ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్యనందించాలని కోరారు.అదే విధంగా సూర్యాపేట జిల్లావ్యాప్తంగా అనేక ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు చేస్తున్నాయని విమర్శించారు.యథేచ్ఛగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను పీడిస్తున్నాయని తెలిపారు.విద్యాసంస్థలు పదుల సంఖ్యలో బ్రాంచిలు ప్రారంభిస్తున్నాయని తెలిపారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు నిర్వహిస్తున్న కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.యూనిఫాం, షూ, బుక్స్, స్టోర్స్, డ్రస్‌మెటిరీయల్ తమ పాఠశాలలోనే తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఒత్తిడి చేస్తున్నాయని తెలిపారు.



తెలంగాణ కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు జయశంకర్

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసి ఆజన్మాంతం బ్రహ్మచారిగా గడిపిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలు బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మంత్రి ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. జయశంకర్ సార్ సేవలను స్మరించుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను గల్లీ నుంచి ఢిల్లీ దాకా వ్యాప్తి చేయడంలో వారి పాత్ర మరవలేనిదన్నారు.నీళ్లు, నిధులు, నియామకాలు సార్ కల అని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ దానిని నిజం చేసిచూపించారని ప్రశంసించారు. విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతున్న అన్యాయాల పట్ల, అసమానతల పట్ల తీవ్రంగా పోరాటం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ అన్నపూర్ణ, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్టా కిషోర్ కుమార్,కౌన్సిలర్లు జహీర్, బత్తులజాని, రాపర్తి శ్రీనివాస్‌భరత్ మహాజన్, అనంతులయాదగిరి, బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ ముదిరెడ్డి అనిల్‌రెడ్డి ,బీఆర్ఎస్వీ నేతలు ఎలక హరీష్‌రెడ్డి, ఎలుగూరి రమాకిరణ్, షేక్‌రఫీ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని లింగాల గ్రామానికి చెందిన రణపంగ వెంకటేశ్వర్లు-పద్మల కుమార్తె రణపంగ గౌతమి రెండేండ్ల కింద ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్‌లో మంచిర్యాంకు సాధించి చదువుకు పేదరికం అడ్డురాగా విషయాన్ని అదే గ్రామానికి చెందిన జిల్లా మహిళా నాయకురాలు గార్లపాటి స్వర్ణ మంత్రి దృష్టికి తీసుకెళ్లింది.దీంతో మంత్రి తల్లి గుంటకండ్ల సావిత్రమ్మ పేరు మీద ఏర్పాటు



చేసిన ఎస్‌ఫౌండేషన్ తరపున అగ్రికల్చర్ పీజీలో దేశస్థాయిలో ఉత్తమర్యాంకు పొందిన సందర్భంగా గౌతమి విద్యను ప్రోత్సహించేందుకు,చదువు పూర్తయ్యే వరకు ఫౌండేషన్ తరపున పూర్తి సహాయసహకారాలు అందజేస్తామని తెలిపారు.అందులో భాగంగా నాల్గో సెమిస్టర్‌కు ఆర్థికసాయాన్ని బుధవారం సూర్యాపేటలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి జగదీశ్‌రెడ్డి గౌతమికి అందజేశారు.ఈ సందర్భంగా బాగా చదివి చదువుల్లో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్యాయాదవ్, జిల్లా మహిళా నాయకురాలు గార్లపాటి స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.

26న తిరుమలగిరిలో ప్రగతి నివేదిక సభ

నవతెలంగాణ-తుంగతుర్తి

ఈనెల 26న తిరుమలగిరి మండల కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అధ్యక్షతన జరిగే ప్రగతి నివేదన బహిరంగ సభకు ప్రజలు,బీఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు కోరారు.మంగళవారం మండలపరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.ప్రగతి నివేదిక సభకు ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్, జిల్లా అభివృద్ధి ప్రదాత విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్ హాజరవుతారన్నారు.. ఈ సమావేశంలో గ్రామశాఖ అధ్యక్షులు రాములు, సర్పంచ్ మామిడి వెంకన్న,ఎంపీటీసీ మట్టిపెల్లి కవితకుమార్, ఉపసర్పంచ్ మోదాల పరమేష్, పాల సంఘం చైర్మెన్ యాకోబ్, పాఠశాల చైర్మెన్ గుడిపాటి వీరయ్య, ముత్తయ్య చిట్యాల మల్లయ్య,పాటి యాదగిరి రెడ్డి,గడ్డం సోమేష్, రత్నాకర్, పోగులసతీష్,వంగాల దాను, కోరబోయిన వెంకటనారాయణ, చింతకిందిసత్తయ్య నిమ్మ నాగయ్య,గిద్దె కాంతారావు,మల్లెపాక యాదగిరి,మల్లెపాక వెంకన్న,చింతకుంట్ల వెంకన్న, మల్లెపాక రవి, వెంకనర్స్, గుడిపాటి నరసయ్య, పరుశరామ్, ఆర్వ శ్రీను, మోతే సంతోష్ పాల్గొన్నారు.



.రెండు దశాబ్దాలు గడిచినా పూర్తికాని ధర్మారెడ్డి కాల్వ పనులు

● రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి

నవతెలంగాణ -రామన్నపేట

రెండు దశాబ్దాలు గడిచినా ధర్మారెడ్డిపల్లి కాల్వ పనులు పూర్తి కాకపోవడం శోచనీయమని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వెల్లంకి గ్రామంలో రైతు సంఘం,సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్మారెడ్డిపల్లి కాల్వకు పడిన గండ్లను స్థానిక నాయకులతో కలసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 20 ఏండ్ల క్రితం అనేక పోరాటాల ద్వారా మంజూరైన ధర్మారెడ్డిపల్లి కాల్వ పనులు నాసిరకంగా నత్తనడకన సాగుతున్నాయన్నారు. ఇప్పటికి ఐదుగురు ముఖ్యమంత్రులు మారినా కాల్వపనులు పూర్తికాలేదన్నారు. 52 కి.మీ దూరంతో 49 చెరువులను నింపడమే లక్ష్యంగా ఉన్న కాల్వ వెడల్పు మరమ్మతుల కోసం ప్రభుత్వం అరవై ఐదు కోట్లు కేటాయించినా కాల్వ పనులు పూర్తిగా కాకపోవడం దారుణన్నారు. జంగల్ కటింగ్ పేరుతో నాసిరకంగా కాంట్రాక్టర్లు పని చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. కాల్వ మొత్తం కంప చెట్లతో, మట్టితో కూరుకుపోయి ఆనవాళు కోల్పోయినట్లుగా కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారుగా పదిహేను వేల ఎకరాలకు రెండు వందల క్యూసెక్కుల నీరందించే కాల్వపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా, మౌనం వహించడం సరికాదన్నారు. వెంటనే కాల్వకు అధిక నిధులు కేటాయించి ఆధునీకీకరించి చెరువులు, కుంటలు నింపక పోతే పరిసర గ్రామాల రైతులను అధిక సంఖ్యలో సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, మాజీ సర్పంచ్ కూరేళ్ల నరసింహ చారి, రైతు సంఘం మండల అధ్యక్షుడు గన్నెబోయిన విజయభాస్కర్, నాయకులు బల్గూరి అంజయ్య, ఎంపీటీసీలు బడుగు రమేష్, ఎర్రోళ్ళ లక్ష్మమ్మనర్సిమ్మ, అంబటి మల్లారెడ్డి, ఆవనగంటి నగేష్, బర్ల బాబురావు, అంబటి సురెందర్ రెడ్డి, దోమలపల్లి నర్సింహ్మా కాన్షీరాం, బండ్ల పవణ్, గూని లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మండల, మున్సిపాలిటీలోని వివిధ గ్రామాలకు చెందిన బీఎస్పీ, బీజేపీ, బీఆర్ఎస్‌లకు చెందిన కొంతమంది బుధవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్, మున్సిపల్, మండల అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నరసింహ గౌడ్, బోయ దేవేందర్, పార్టీలో చేరిన వారు గడాల శ్రీను, అక్రమ్ పాషా, మల్లేష్ యాదవ్, లగ్గోని పాండు, ఎండి ఆరిఫ్, మల్గే యాదగిరి, బలికే నరసింహ, గంగన బోయిన బిక్షపతి, అనీష్ పాషా, చెరుకు శివ, వరకాల చంద్రయ్య పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

●సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

నవతెలంగాణ - భువనగిరి

రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా ఉన్నదని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. బుధవారం స్థానిక సుందరయ్య భవనంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం గొరిగె సోములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి భవన నిర్మాణ రంగంలో లక్షలాదిమంది కార్మికులు పని చేస్తున్నారన్నారు. ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించడంలేదన్నారు. పోరాటాల ఫలితంగా ఏర్పాటుచేసిన సంక్షేమ బోర్డు నిధులు ప్రభుత్వం ఇతర రంగాలకు ఖర్చు పెడుతున్నదన్నారు. కార్మికులు పనిచేస్తున్న సందర్భంలో ఆక్సిడెంట్లు జరిగి కాళ్లు, చేతులు విరిగి ఇబ్బందులు పడుతున్న సంక్షేమ బోర్డు నుండి నిధులు కేటాయించడం లేదన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో భావన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాధారపు మల్లేశం, జిల్లా నాయకులు మాయ కృష్ణ, షేక్ శీను, మారయ్య ,మహేశ్ పాల్గొన్నారు.

ప్రతి దేవాలయానికీ నిధులిచ్చిన గొప్ప వ్యక్తి కేసీఆర్

●ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ - భువనగిరి

రాష్ట్రంలో దేవాలయాల్లో నిత్యం ధూపదీపాలు వెలగాలని ప్రతి దేవాలయానికి నిధులిచ్చిన గొప్ప వ్యక్తి కెసిఆర్ అని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం భువనగిరి జిల్లా కేంద్రంలో గల పచ్చల కట్ట సోమేశ్వర ఆలయంలో తెలంగాణా దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకకు హాజరై ఆలయంలో స్వామివారికి అభిషేకాలతో పాటు హోమం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు దేవాలయాల్లో ధూప దీపాలకు నిధులు కూడా ఇవ్వలేదన్నారు. నేడు సీఎం కేసీఆర్ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని కొన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారన్నారు. బ్రాహ్మణులకు గౌరవ వేతనం కింద 10 వేల రూపాయల జీతభత్యం ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ జడల అమరేందర్ గౌడ్, జిల్లా రైతు చైర్మెన్ కొలుపుల అమరేందర్, జెడ్పిటిసి బీరు మల్లయ్య, స్థానిక కౌన్సిలర్ ఊదరి లక్ష్మీ సతీష్, ఆలయ చైర్మెన్ కాలేర్ లక్ష్మణ్, అర్చకులు నాగరాజ్ శర్మ, శివ, మనీ పాల్గొన్నారు.



రూ.లక్ష రుణమాఫీ ఒకే విడతలో అమలు చేయాలి

నవతెలంగాణ -మోత్కూర్

బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన రూ.లక్ష రుణమాఫీని ఒకే విడతలో అమలు చేయాలని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేయాలని, ధరణిలో ఉన్న లోపాలను సరి చేయాలని కోరుతూ ఆ పార్టీ మండల కమిటీ అధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ షేక్ అహ్మద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు గడుస్తున్నా ప్రభుత్వం రుణమాఫీ చేయకపోవడంతో వడ్డీ పెరిగిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బ్యాంకులు రైతులకు కొత్తగా రుణాలు ఇవ్వడం లేదని తెలిపారు. ప్రభుత్వం ధరణి తీసుకొచ్చి రైతుల మధ్య భూచిచ్చులు పెట్టిందనానరు. రియల్టర్లు, నాయకులు భూస్వాములకే ధరణి ఉపయోగపడుతుందన్నారు. ధరణిలో ఉన్న 20 రకాల తప్పులను సరిచేసి, పెండింగ్ లో ఉన్న రైతు పాసు పుస్తకాలను లబ్దిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పానుగుల రమేష్, పిట్టల చంద్రయ్య, కందుకూరి నర్సింహ, తాటి కరుణాకర్, రైతులు అంతటి శంకరయ్య, మిడిదొడ్డి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణానికిరూ.2.50 కోట్లు

నవతెలంగాణ -రామన్నపేట

మండల కేంద్రంలోని పాత బస్ స్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయ పున:నిర్మాణానికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రూ.2.50 కోట్ల నిధులు మంజూరు చేయించారు. బుధవారం స్థానికులు ఆయన్ను శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల బస్సులు సీజ్

నవతెలంగాణ- వలిగొండ



వాహనాల తనిఖీలలో భాగంగా గాయత్రి స్కూల్ వలిగొండకు సంబంధించిన రెండు స్కూలు బస్‌లు బుధవారం సీజ్ అయ్యాయి. డీటీఓ సురేందర్ రెడ్డి తనిఖీ చేయగా అందులో డ్రైవర్ లైసెన్స్ కానీ బస్సు అటెండెంట్ గాని ఫస్ట్ ఎయిడ్ బాక్స్ కానీ బస్సుకు సంబంధించిన ఫ్లాష్ లైట్స్, ఫిట్నెస్, ఆర్ సి, పర్మిట్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్, డ్రైవర్ యూనిఫామ్, లేనందువల్ల సదరు రెండు బస్సులను వలిగొండ పోలీస్ స్టేషన్ లో సీజ్ చేశారు.

వేముల మహేందర్ ఆశయంతో మతోన్మాద వ్యతిరేక పోరాటాలు చేయాలి



●సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ - భువనగిరి

అమరజీవి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వేముల మహేందర్ ఆశయంతో మతోన్మాద వ్యతిరేక పోరాటాలకు సిద్ధం కావాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సుందరయ్య భవనంలో మహేందర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేముల మహేందర్ వ్యవసాయ కూలీల, రైతుల, విద్యార్థుల, యువజనుల మహిళల సమస్యల కోసం అనేక పోరాటాలు చేసిన గొప్ప మనిషి అని కొనియాడారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మతోన్మాద విధానాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. పేద ప్రజల సంక్షేమం మర్చిపోయి దేశాన్ని మతోన్మాద విధానాల వైపు కేంద్ర ప్రభుత్వం తీసుకెళ్తుందన్నారు. సెక్యులర్ దేశంలో కులాలు, మతాల పేరుతో చీలికలు తీసుకొచ్చిమానవ సంబంధాలు లేకుండా చేస్తోందన్నారు. ఇప్పటికి అనేకమంది పేద ప్రజలు కనీసం తిండి ,గూడు లేక, కట్టుకోవడానికి బట్టలు లేక అర్ధాకలితో జీవిస్తున్నారన్నారు. పాలక ప్రభుత్వాలు ప్రజలకు కనీస సదుపాయాలు కల్పించకుండా ప్రజల సంక్షేమాన్ని మర్చిపోయాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్టు ప్రతి అర్హత కల్గిన కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని, ప్రతి దళిత కుటుంబానికీ రెండు ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహేందర్ ఆశయంతో ప్రజాపోరాటల్లో ప్రజలు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, గంగదేవి సైదులు, గడ్డం వెంకటేష్, గుంటోజు శ్రీనివాసచారి,రాచకొండ రాములమ్మ, నాయకులు కూకుట్ల కృష్ణ, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, వడ్డేబోయిన వెంకటేష్ పాల్గొన్నారు



రామన్నపేట : వ్యవసాయ కూలీల, కార్మికుల సమస్యలపై కడదాకా పోరాడిన కామ్రేడ్ వేముల మహేందర్ వ్యవసాయ కూలీల పోరాట సారధి అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య అన్నారు. ఆ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు వేముల మహేందర్ ద్వితీయ వర్ధంతిని సీపీఐ(ఎం) మండల కార్యాలయంలో బుధవారం మహేందర్ చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాత రామన్నపేట డివిజన్‌లో భూమి లేని పేదలకు భూములు పంచాలని ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం ఉద్యమించి ఫలితాలు సాధించిన నాయకుడు అని తన జీవితమంతా అణగారిన వర్గాల కోసం కృషి చెసాడన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, సంఘం మండల నాయకులు బల్గూరి అంజయ్య, బోయిని ఆనంద్, యం.డి రషీద్, గంటెపాక శివ కుమార్, భూడిద భిక్షం, శానగొండ వెంకటేశ్వర్లు, అంతటి సత్తయ్య, కూనూరు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



వలిగొండ : వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు వేముల మహేందర్ రెండవ వర్ధంతిని బుధవారం మండలకేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ అమరజీవి వేముల మహేందర్ చిన్న తనం నుండే సీపీఐ(ఎం) ఆకర్షితుడై విద్యార్థి,యువజన సంఘం మండల డివిజన్ స్థాయిలో వివిధ హోదాల్లో పనిచేసి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. పార్టీలు, కులం, మతం,ప్రాంతం సంబంధం లేకుండా మండల కేంద్రంలో సర్వే నెంబర్ 29లో 11ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంపిణీ చేయాలని పోరాడి సాధించుకున్న చరిత్ర ఆయనకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి,మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్ కల్కురి రామచందర్, పట్టణ కార్యదర్శి గర్దాసు నర్సింహ, మండల కమిటీ సభ్యులు బుగ్గ చంద్రమౌళి, కవిడే సురేష్,దుబ్బ లింగం, నాయకులుదొడ్డి భిక్షపతి, దండెం నర్సిరెడ్డి, కవిడే కృష్ణ, తుమ్మల సంజీవ రెడ్డి,వేముల జ్యోతి బాబు, మారబోయిన ముత్యాలు, వలయ్య, తదితరులు పాల్గొన్నారు

ఆలేరుటౌన్ : వేముల మహేందర్ వర్ధంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని ఏసీరెడ్డిభవనంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎంఎ.ఇక్బాల్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల కోసం పేదలకు ఇండ్లు, స్థలాలు కోసం పోరాటాలు చేశారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు, సింగిల్ విండో మాజీ చైర్మెన్ మొరిగాడి చంద్రశేఖర్, సిఐటియు మండల కన్వీనర్ మొరిగాడి రమేష్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేషు, గ నగాని మల్లేష్ , చిన్న రాజేష్ ,దండు నాగరాజు, మహేష, ఎండి .ఆజం తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : సీపీఐ(ఎం)జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు వేముల మహేందర్ జీవితం నేటి తరానికి



స్ఫూర్తి దాయకమని సిఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. వేముల మహేందర్ 2వ వర్ధంతిని బుధవారం స్థానిక ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించారు. మహేందర్ చిత్రపటానికి మల్లేశం జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషాతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 ఏండ్ల పాటు ప్రజల పట్ల అంకితభావంతో,పార్టీ పట్ల ఆచెంచేలా విశ్వాసంతో,ఎలాంటి వ్యాపకాలు లేని పూర్తికాలం కార్యకర్తగా తన జీవితాన్ని గడిపాడని తెలిపారు. కులం,మతం,ప్రాంతం,పార్టీలతో సంబంధం లేకుండా సహాయం కోసం వచ్చిన వారిని అక్కున చేర్చుకునే నైజం ఆయన సొంతమని కొనియాడారు. ఆశయాలు సాధించడమే ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినవారమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు గడ్డం వెంకటేష్, మండల అధ్యక్షులు పెరియార్, టౌన్ కార్యదర్శి మనోజ్ కుమార్,నాయకులు వట్టిపల్లీ లింగస్వామి, జి శ్రీను,మోహన్ రెడ్డి,రాములు తదితరులు పాల్గొన్నారు.



మోత్కూర్ : వేముల మహేందర్ స్ఫూర్తితో ఉపాధిహామీ కూలీలు ఉద్యమించాలని వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి పిలుపునిచ్చారు. కామ్రేడ్ వేముల మహేందర్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని సుందరయ్య కాలనీలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తుందని, 2023-24 బడ్జెట్‌లో కేవలం రూ.60 వేల కోట్లు మాత్రమే కేటాయించారని, గతేడాది సవరించిన అంచనా కేటాయింపులో ఏకంగా 33 శాతం కోత పెట్టారని విమర్శించారు. రోజు కూలీ రూ.600 ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని , రూ.5 లక్షల ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ , మోత్కూరు మండల కార్యదర్శి మెతుకు అంజయ్య, కమిటీ సభ్యులు గుండు లక్ష్మి, తీగల సావిత్రి, యండి.తహర, సాదుల రేణుక, ఎస్. అలివేల, పి.శోభ, కందుకూరి నర్సింహ, టి.కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతు లకు, ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం వెంటనే చెల్లించాలనిబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుద గాని హరిశంకర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రం లో బుధవారం ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన హాజరై మాట్లాడు తూ , రైతులు అమ్మిన పంటకు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు అకౌంట్ లు డబ్బులు జమ చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, జహంగీర్, ఘవేంద్ర గౌడ్ , మున్సిపల్ కౌన్సిలర్ భూపతి, మల్లయ్య, సుభాష్, మహేష్ గౌడ్, గంగేష్, సందీప్ గౌడ్, రాజు , శంకర్, వెంకయ్య పాల్గొన్నారు.

చెరుపల్లిని కలిసిన రాజేశ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు జన్మదినం సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు చేన్న రాజేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

యోగాతో సంపూర్ణఆరోగ్యం

నవతెలంగాణ-విలేకర్లు

నేటి దైనందిన జీవితంలో సంపూర్ణ ఆరోగ్యానికి యోగా సాధన మేలు చేస్తుందని ఎంపీడీఓ శంకరయ్య అన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక పోలీస్ స్టేషన్ నుండి పట్టణ ప్రధానసెంటర్ వరకు 2కే రన్‌న ఇర్వహించారు.సెంటర్ వద్ద మానవహారంగా ఏర్పడి యోగాసనాలు వేశారు.లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మెన్ బట్టు మధు మాట్లాడారు.యోగా శిక్షకులు మెట్టు వేణుగోపాల్‌రెడ్డి,శ్రీనివాసరెడ్డి, వీరయ్యగౌడ్, మాశెట్టి మోహన్‌యోగా పట్ల అవగాహన కల్పించారు.లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎడవల్లి సత్యనారాయణరెడ్డి, వాసవి, వనిత క్లబ్‌ల అధ్యక్షులు కొత్తా లక్ష్మణ్,వీరవల్లి శ్రీలత యోగా ప్రాధాన్యతను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి లయన్స్ క్లబ్ పూర్వాధ్యక్షులు పోరెడ్డిశ్రీరాంరెడ్డి,మార్కెట్ చైర్మెన్ నాగండ్ల శ్రీధర్, సుంకరి క్రాంతికుమార్,కందిబండ శ్రీనివాసరావు, కార్యదర్శి చల్లా ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి జిలకరరామస్వామి, డైరెక్టర్స్ కర్రి సూరిబాబు,ఉపేందర్,రాచకొండ శ్రీనివాస్, కందిబండ రవి,మోహన్‌రెడ్డి,జింకల భాస్కర్,శంకర్‌రెడ్డి, బాలెన వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిమండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో యోగా దినోత్సవం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మావతి, సామజిక అరోగ్య అధికారి మలోతు బిచ్చునాయక్, పల్లె దవాఖాన డాక్టర్లు, సూపర్‌వైజర్లు, అరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కోదాడ పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల ఎస్‌ఆర్‌ఎమ్ హవెన్స్ పాఠశాలలో యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.అనంతరం విద్యార్థులచే వివిధ రకాల యోగాసనాలు వేయించారు.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల కరస్పాండెంట్ కేశినేని శ్రీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లాలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను సత్వరమే భర్తీ చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను సత్వరమే భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలకరాజు శ్రీను, చేపూరి కొండల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కలెక్టరేట్ వద్ద అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.అనంతరం ఏఓ శ్రీదేవికి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బూర సైదులు,జిల్లా నాయకులు అనంతుల రాము, ఎస్.కె నాగుల్‌మీరా మాధవరపు రమేశ్,మీసాల ముక్కంటి, ఎస్‌కె.ఫయాజ్, కాసర్ల రాజేష్, వినోద్, వెంకటేశ్, శ్రీకాంత్, కామేశ్, పాండు,రాంజీ, ఉపేందర్, జానయ్య, పవన్ పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

నేడు మండలకేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ నెమ్మాది భిక్షం అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో బాణాల శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి జిల్లా, మండల, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు అధికారులు సకాలనికి హాజరై ప్రజాసమస్యలను సభ దృష్టికి తీసుకు రావాలన్నారు.తగిన నివేదికతో అధికారులు సమాధానం అందించాలని పేర్కొన్నారు.

జయశంకర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం నిరంతరం కృషి చేసిన మహనీయులు, సిద్ధాంతకర్త ప్రొఫేసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుపర్చి రాష్ట్రంలోని సమస్త సబ్బండ వర్ణాల సంక్షేమం కోసం, సామాజిక తెలంగాణ దిశగా కృషి చేస్తేనే అది నిజమైన తెలంగాణ అనే స్వప్నం సాకారం అవుతుందని విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం జిల్లా అధ్యక్షులు పోతుగంటి వీరాచారి అన్నారు.బుధవారం విద్యానగర్‌లోని సంఘం కార్యాలయంలో ఘనంగా ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీబంధుపొందడంలో సబ్బండవర్ణాలు పడుతున్న బాధలు ప్రభుత్వం చూసీచూడనట్టుగా వ్యవహరించిన తీరు శోచనీయమన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పర్వతం శ్రీనివాసచారి,కట్టోజు సత్యనారాయణ, మునిగడప వెంకటాచారి,నర్సింహాచారి, పాల్గొన్నారు.

భారత్ బచావో సదస్సును విజయవంతం చేయండి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఈనెల 25న నల్లగొండ టీఎన్జీవో భవన్‌లో నిర్వహించనున్న భారత్ బచావో సదస్సును విజయవంతం చేయాలని ప్రజాసైన్స్ వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ముప్వా రామారావు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని స్థానిక ఎమ్మెస్ కళాశాల ఆవరణలో సదస్సు విజయవంతం కోసం కరపత్రాన్ని విడుదల చేశారు.భారత రాజ్యాంగాన్ని భారత ప్రజలమైన మేము కాపాడుకుంటాం దేశాన్ని రక్షించుకుంటామని తెలిపారు. ప్రభుత్వ రంగ ఆస్తులు ప్రైవేటుపరమై పెరిగిన ధరలతో ప్రజా జీవితం సంక్షోభంలోకి నెట్టివేయబడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక విద్యావేత్త పందిరి నాగిరెడ్డి ప్రజాస్వామిక విలువల రక్షణ కోసం జరుగుతున్న సదస్సుకు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసైన్స్ వేదిక జిల్లా కార్యదర్శి కే.సుదర్శన్, భారత్ బచావో బాధ్యులు ముత్తవరపు రామారావు, జర్నలిస్టు గంధం బంగారు, జిల్లా ఉపాధ్యక్షురాలు కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో ఆలయాలు అభివృద్ధి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

కేసీఆర్ పాలనలో ఆలయాలు స్వయంగా అభివృద్ధి చెందుతుందున్నాయని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండలపరిధిలోని గోపాలపురం గ్రామంలో గల ఆంజనేయస్వామి దేవాలయంలో దూపదీప ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.గోపాలపురంలో ఆంజనేయ స్వామి దేవస్థానం చుట్టు పక్కల,ప్రధాన రహదారి వెంట ఉన్న ఇటుకబట్టీలను తొలగించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గూడెపు శ్రీను,జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ శాసనాల నాగసైదులు, ఎంపీటీసీ చీకూరిరాజు, ఆలయచైర్మెన్ సాతులూరి వెంకటేశ్వరరావు, బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు వేనుమళ్ల సుందరయ్య పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక క్షేత్రాల పురోగతికి చేయూతనందిస్తున్న



కోదాడలో...

సీఎం కేసీఆర్

అర్వపల్లి :ఆలయ అర్చకుల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ కృషి చేస్తున్న చేస్తుందని ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు.మండలంలోని శ్రీయోగానంద లక్ష్మీ నరసింహాస్వామి దేవస్థానంలో ఆధ్యాత్మిక దినోత్సవంలో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్-కమల దంపతులు ప్రత్యేకపూజలు చేశారు.అనంతరం ఆలయ అర్చకులను ఘనంగా సన్మానించారు. నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జదీపికా



హుజూర్‌నగర్‌లో...

యుగంధర్‌రావు, ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి ,డి.కిరణ్‌కుమార్, రైతు బంధు సమితి కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్, మార్కెట్ చైర్మెన్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు, సర్పంచ్ సునీత రామ లింగయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగయ్య, కోఆప్షన్ సభ్యులు దావుల గోపాల్, తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఎంపీడీఓ ఉమేశ్ పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో దేవాలయాలకు పూర్వవైభవం

ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడరూరల్:సీఎం కేసీఆర్ పాలనలో



అర్వపల్లిలో...

దేవాలయాలకు పూర్వవైభవం వచ్చిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.బుధవారం తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా పట్టణంలోని శ్రీ గుంటి రఘునాథస్వామి దేవాల యంలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ లక్ష్మీనర్సింహ సుదర్శన యాగాన్ని ఎమ్మెల్యే దంపతులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమైక్య పాలనలో ఆదరణ లేక ప్రాభవాన్ని కోల్పోయిన దేవాలయాలు, ప్రార్థనామందిరాలు స్వరాష్ట్రంలో పునర్వైభవం సంతరించుకుంటున్నాయన్నారు.కేసీఆర్ సర్కారు కృషితో ఓ వెలుగు వెలుగుతు న్నాయన్నారు. ఎమ్మెల్యే పెండ్లి రోజు కావడంతో అధికారులు, ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, పార్టీ నాయకులు వారికి పెండ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమానికి ప్రారంబి .ంచారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి ఇందిర, ఆలయ చైర్మెన్లు, కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు, అర్చకులు, భక్తులు, ప్రభుత్వ అధికారులు, దేవాదాయశాఖ అధికారులు పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరించాలని ధర్నా

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుదవారం సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ అధ్వర్యంలో సూర్యాపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు..అనంతరం ఆర్‌ఓకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని చాలాకాలనీలలో రోడ్లు సరిగా లేకపోవడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.మురికి కాలువల్లో పూడిక తీయకపోవడం, తీసిన దానిని మున్సిపల్ సిబ్బంది తీసుకెళ్లకపోవడంతో దుర్వాసనతో పాటు ఈగలు,దోమలు వాలి అనారోగ్యం బారినపడుతున్నామన్నారు.తండాలతో పాటు కొన్ని కాలనీలకు మిషన్‌భగీరథ నీరు సరఫరా కావడం లేదన్నారు.కుడకుడ నుండి ఖమ్మం వెళ్లే 100 ఫీట్ల రోడ్డును పూర్తి చేయకపోవడంతో వర్షం వస్తే ద్విచక్రవాహనాలు, ప్రజలు నడవడానికి ఇబ్బందిగా మారిందాన్నరు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి భూక్యా రాంజీ, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు చంద్రకళ, కోశాధికారి జయమ్మ ఉపాధ్యక్షులు రేణుక, పివైఎల్ జిల్లా నాయకులు వీర బాబు, సింహాద్రి, వాజిద్, రమేశ్, సైదులు,సునీల్, పద్మ నీల, గౌరమ్మ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన మంగళవారం సాయంత్రం మండలపరిధిలోని మాచారం గ్రామశివారులో చోటు చేసుకుంది.ఏఎస్‌ఐ వెంకటరత్నం తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని మోర్సకుంటతండా గ్రామానికి చెందిన ధరావత్ శంకర్(55) తన వ్యక్తిగతపనుల నిమిత్తం మండలకేంద్రానికి వచ్చి తిరిగి తన సొంతగ్రామానికి కాలినడకన వెళ్తున్న క్రమంలో మాచారం గ్రామ శివారులోని రైస్‌మిల్ వద్ద మోటారుసైకిల్‌పై సూర్యాపేట నుండి గరిడేపల్లి వైపు వెళ్తున్న వ్యక్తి శంకర్‌ను వెనక నుండి ఢీకొట్టాడు.తీవ్రగాయాలైన క్షతగాత్రుని చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో సూర్యాపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు.అక్కడి వైద్యుల సలహా మేరకు హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించగా పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కొడుకులు, ఒక్క కూతురు ఉన్నారు.మృతుని చిన్న కుమారుడు ధరావత్ భరత్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

అర్హులందరూ రైతుబీమా, రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయఅధికారి కృష్ణసందీప్ అన్నారు.మండలపరిధిలోని అన్ని గ్రామాల్లో ఈ సంవత్సరం జూన్ 16వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యి కొత్త పాసుపుస్తకం వచ్చిన 18 నుండి 59 ఏండ్లలోపు వారు అర్హులన్నారు.పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామిని జీరాక్స్‌ను దరఖాస్తుఫారంకు జత చేసి తమ క్లస్టర్ ఏఈఓలకు అందజేయాలని కోరారు.

ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి

నవతెలంగాణ-నేరేడుచర్ల

బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పట్టణకార్యాలయంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు,కమిటీ చైర్మెన్ నాగేండ్ల శ్రీధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, సీనియర్ నాయకులు వల్లంశెట్ల రమేష్ బాబు, ఆకారపు వెంకటేశ్వర్లు,కొనతం ఆదిరెడ్డి, బొడ్డుపల్లి సుందరయ్య, బుడిగె చంద్రయ్య, వల్లంకొండ హరిబాబు, చిట్యాల శ్రీను, గంట సైదులు, కొమ్రరాజు నరేష్,ఇంజమూరి రాజేష్, షేక్ ఇష్తియాక్, పోకబత్తిని శేఖర్, ఎస్కే ఇంతియాజ్, సైదా, కొమ్రరాజు వెంకట్, మారయ్య గౌడ్, కొమ్ము భిక్షం, సైదులు, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



నేరేడుచర్లలో..

తుంగతుర్తి: తొలిదశ ఉద్యమం నాటి నుండి... 60 ఏండ్ల ఆకాంక్ష నెరవేరే వరకూ ..తెలంగాణ ఉద్యమ ప్రతి అడుగులో ప్రొఫెసర్ జయశంకర్ సార్ ముద్ర కనిపిస్తుందని విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు అన్నారు.మండల కేంద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని పురస్కరించుకొని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో కటకం సూరయ్య, ఎల్లబోయిన భిక్షం,చెరుకు పరమేష్,తాటిపాముల సోమన్న, సుధాకర్, యాకన్న, గోరోజు నరేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తిలో..



తుంగతుర్తిలో..

హుజూర్‌నగర్: తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్య జయశంకర్‌కు పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు గెల్లి రవి, కౌన్సిలర్లు ఓరుగంటి నాగేశ్వరరావు, కొమ్ము శ్రీను, అమరబోయిన సతీష్ ,శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, హెల్త్ ఆఫీసర్ రజిత, లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు జయశంకర్

నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసి ఆజన్మాంతం బ్రహ్మచారిగా గడిపిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను గల్లీ నుంచి ఢిల్లీ దాకా వ్యాప్తి చేయడంలో వారి పాత్ర మరవలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నేనావత్ శ్రీనునాయక్, ముడవత్ జయప్రకాష్ నారాయణ, మహమ్మద్ రైస్, చిత్రం ప్రదీప్, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ మల్లేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త డాక్టర్ ప్రొఫెసర్ జయశంకర్ 12వ వర్ధంతి నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, కంబాలపల్లి వెంకటయ్య ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ సిద్ధాంతకర్తగా తొలి, మలిదశ ఉద్యమాలలో తెలంగాణ సాధన లక్ష్యంగా తెలంగాణ సాధించేవరకు పోరాడిన మహోన్నత వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దళిత రత్న అవార్డు గ్రహీత ఎర్ర ఆంజనేయులు, చోల్లేటి భాస్కరాచారి, సరి గిద్దల విఠలాచారి, కూరెళ్ళ కృష్ణమాచారి, శ్రీరామదాసు వెంకటాచారి, అబ్దుల్ కలాం, అంకూరి దానయ్య, భాషానాయక్, ఆరెకంటి ఏసు, దామోజు వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ:తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 12వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు నివాళులర్పించా రు. అదేవిధంగా ఆర్డీవో



కార్యాలయంలో ఆర్డీవో చిన్నయ్య, ఎంఆర్ఓ కార్యా లయంలో తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జ్యోతిలక్ష్మి ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడి, మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, ఎంపీపీ నూకల సరళ హనుమంత్ రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, పాక్స్ చైర్మన్ వేలిశెట్టి రామకృష్ణ, మండల రైతు బంధు సమితి అద్యక్షులు గడగోజు ఏడుకొండలు, లక్ష్మీనారాయణ, పత్తిపాటి నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లయ్యకు నివాళ్లు

చిట్యాలటౌన్:చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన జాల మల్లయ్య వయసు(65) అనారోగ్యంతో మరణించారు. బుధవారం ఆయన మృతదేహానికి చిట్యాల మాజీ మార్కెట్ చైర్మెన్ కాటం వెంకటేశం పూలమాలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట నర్రా వేణురెడ్డి, ఏర్పుల పరమేశ, నరేందర్‌రెడ్డి, బెల్లం ప్రవీణ్, పవన్, బొడిగ దినేష్, మొదలగు నాయకులు పాల్గొన్నారు.

వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌ను నిలిపివేయాలని వినతి

నవతెలంగాణ -దేవరకొండ

బీజేపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయాలనుకుంటున్న వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌ను నిలిపివేయాలని బుధవారం దేవరకొండ ఎమ్మెల్యే రామవత్ రవీంద్ర కుమార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య, సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, పట్టణ కౌన్సిలర్లు గాజుల మురళి, పులిజాల లక్ష్మి ప్రధాన కార్యదర్శి జల్దా భాస్కర్ ,గంజి హరికుమార్, చండీశ్వర్ పాల్గొన్నారు.

నిత్య యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నవతెలంగాణ-విలేకరులు

ప్రతిరోజూ క్రమం తప్పకుండా యోగ సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మిర్యాలగూడ యోగ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రపంచంలో యోగకు అత్యంత ప్రాధాన్యత ఉన్నట్లు తెలిపారు. అనంతరం యోగ సాధకులు యోగ సాధన అనంతరం మిర్యాలగూడ పట్టణంలోని సాగర్ రోడ్డు, ఖమ్మం రోడ్డు, ఎన్ఎస్పి గ్రౌండ్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో ర్యాలీ నిర్వహించి యోగ ప్రాముఖ్యతను వివరించారు. యోగ దినోత్సవం సందర్భంగా నకిరేకల్‌లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, దేవరకొండలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్, ఎంజీ యూనివర్సిటీలో రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు, నల్లగొండ నాగార్జున కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ గన్‌శ్యామ్, అదేవిధంగా డిండి, నాంపల్లి మండలాల్లో నిర్వహించిన యోగాలో వారు పాల్గొని మాట్లాడారు. మనిషి నిరంతరం యోగాసనాలు చేయడం ద్వారా జీవితాంతం సంపూర్ణ ఆరోగ్యంగా బ్రతుకొచ్చని రైల్వే స్టేషన్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. పర్వతాలు అన్నారు.

ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రైల్వే వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కాలనీలో గల రైల్వే స్టేషన్ వద్ద యోగ గురువు రమేష్ పరివేక్షణలో యోగాసనాలు వేసి ఘనంగా యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చిదళ్ళ వెంకటేశ్వర్లు, కోలా సైదులు, నరేందర్, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరత్‌నాయక్, వెంకట్‌రెడ్డి, వెంకన్న, లింగయ్య, పరమేష్, వెంకటయ్య, పైడిమర్రి సురేష్, ప్రసాద్, భీమ్లా నాయక్, మక్ల నాయక్ భాష్య నాయక్, పంతులు నాయక్, శంకర్, రాజేందర్, వివిధ మండలాల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి యోగా ఎంతో మేలు

నల్లగొండ కలెక్టరేట్:మనిషి ఆరోగ్యానికి యోగ ఎంతో శ్రేయస్కరమని, యోగ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని డీఆర్డీఓ పీడీ కాలిందిని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జిల్లాలో ఉన్న 52 అమృత్ సరోవర్ చెరువుల వద్ద, తిప్పర్తి మండల కేంద్రంలోని కొత్తకుంట చెరువు వద్ద, డిఆర్డిఏ



కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని డీఆర్డిఏ కార్యాలయంలో యోగా చేసిన అనంతరం ఆమె మాట్లాడారు. దినసరి కార్యక్రమాలలో భాగంగా ప్రతి వ్యక్తి యోగాను అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పీడీ శైలజ, కోర్స్ డైరెక్టర్ బీ. నర్సింహారావు, ఈసి, టిఏ, ఎఫ్ఏ, తిప్పర్తి సర్పంచి, ఉపసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి నుండి చండూరుకు ఆర్టీసీ బస్సు ప్రారంభం

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండల కేంద్రం నుండి రాందాస్ తండా గ్రామపంచాయతీ మీదుగా చండూరు వరకు బుధవారం ఆర్టిసి బస్సు సర్వీసులు ప్రారంభించారు. మండలంలోని రాందాస్ తండా నుండి హైదరాబాద్‌కు, జిల్లా కేంద్రమైన నల్లగొండకు బస్ సౌకర్యం లేక తొమ్మిది తండాలకు చెందిన గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గిరిజన తండాలకు ఎలాగైనా బస్సు సౌకర్యం కల్పించాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్, ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్‌కు ఏప్రిల్ మాసం నుండి అనేక వినతి పత్రాలు ఇచ్చి వారిని ఒప్పించి రాందాస్ తండాకు నేరుగా బస్సులు నడపడానికి యాజమాన్యం అంగీకారం తెలిపినట్లు రాందాస్ తండా గ్రామ సర్పంచ్ మేఘావతి నీలా రవి నాయక్, జిల్లా గిరిజన నాయకులు రవినాయక్ తెలిపారు. బుధవారం రాందాస్ తండా గ్రామపంచాయతీలో ఇబ్రహీంపట్నం డిపో బస్సును కొబ్బరికాయ కొట్టి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గిరిజన తండావాసులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు బస్సులను సక్రమంగా వినియోగించుకొని ఆర్టీసీ బస్సులకు ఆదాయం పెంచడంతోపాటు, సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ అశోక్ రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మేఘావత్ రవి నాయక్, వార్డు సభ్యులు వడ్త్యా రమేష్ నాయక్, మెగా వత్తు లావణ్య కృష్ణ నాయక్, మెగావత్ జగన్ నాయక్, మెగావత్ బాలాజీ నాయక్, వర్త్య రజిత లచ్చి రామ్ నాయక్, తపావత్ సువర్ణ జైపాల్, మెగా వత్తు సురేఖవినోద్ నాయక్, బస్ డ్రైవర్ మదార్, కండక్టర్ బాలా చారి, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

6600 కేజీల బెల్లం, 50 కేజీల పట్టిక పట్టివేత

- డీసీఎం వాహనం సీజ్, ముగ్గురు అరెస్టు

నవతెలంగాణ-దేవరకొండ

అక్రమంగా సరాయి తయారుచేసే బెల్లం, పట్టికను రవాణా చేస్తున్న డీసీఎంను సీజ్ చేసి ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం హైదరాబాద్-నాగార్జునసాగర్ రహదారిలోని శేరీపల్లి గేటు సమీపంలో హైదరాబాద్‌కు చెందిన ఎస్టిఎఫ్ టీం వాహనాల తనిఖీలో అక్రమంగా డీసీఎం వాహనంలో 30 కేజీల చొప్పున 220 బస్తాలు నల్ల బెల్లం, 50 కేజీల పట్టిక, తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. శక్రు తండాకు రమావత్ నరేష్, నేరేడు గుమ్మకు చెందిన నేనావత్ లాలు, హైదరాబాద్‌కు చెందిన అశోక్ కుమార్‌లపై కేసు నమోదు, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. డీసీఎం వాహనాన్ని సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

26 నుండి ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక రాజకీయ శిక్షణాతరగతులు

నవతెలంగాణ-దేవరకొండ

ఈనెల 26వ తేదీ నుండి మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్‌లో జరిగే రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు తెలిపారు. బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నేడు మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి విద్యను ప్రైవేటీకరణ, కాషాయి కరణ చేయడానికి కుట్రలు చేస్తున్నారని, జాతీయ నాయకులైన భగత్ సింగ్, పూలే, అంబేద్కర్ లాంటి జీవిత చరిత్రను, డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్యాంశాల నుండి తొలగిస్తున్నారని, వారికి అనుకూలంగా వ్యవహరించిన వారి జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్, షేక్ శంశోద్దీన్, ఎన్.అజ్జు, అరవింద్, మహేష్, మధు, రాహుల్, శివకుమార్, సాయి, రియాజ్, అబ్దుల్, గణేష్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



అనుమతుల్లేని పాఠశాలను రద్దు చేయాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఐ ప్లే స్కూల్, విజార్డ్ స్కూల్, ఆఫ్ ఇంటిలిజెంట్ స్కూల్ అనే పేర్లతో నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకొని వాటిని వెంటనే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.లక్ష్మణ్‌నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని నూతనంగా నడుపుతున్న స్కూల్ ముందు ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఈఓ ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోకుండా ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలుకుతూ అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి ఎంఈఓను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రయివేటు పాఠశాలలో పాఠ్య పుస్తకాలు అమ్ముతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, ఇలాంటి పాఠశాలపైన ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్, రాహుల్, రవి, చందు, బాబులాల్, రాము, అఖిల్, మధు తదితరులు పాల్గొన్నారు.



నీటిలో ప్రత్యేక ఆసనం వేసిన సిరిచందన

చిట్యాలటౌన్:అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెంకు చెందిన కన్నెబోయిన సిరి చందన బుధవారం నీటిలో తేలుతూ ప్రత్యేక జలాసనము వేసింది. కాగా పలువురు ప్రముఖులు యోగా శిక్షకులు యోగా సాధకులు సిరి చందన ప్రతిభను మెచ్చుకున్నారు.

నిత్యవసర సరుకులు అందజేత

నాంపల్లి:మండలంలోని నర్సింహులగూడెం ప్రాథమిక పాఠశాలలో ఆయాగా పనిచేస్తున్న జినుకల కమలమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు కుటుంబం భారం కష్టంగా ఉండటంతో అదే గ్రామానికి చెందిన బల్గూరి జనార్ధన్ బుధవారం కమలమ్మకు నిత్యవసర సరుకులు, కూరగాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బల్గూరి విష్ణు వర్ధన్, బూడిద యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం

నవతెలంగాణ - భువనగిరి

ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్ కోరారు. బుధవారం స్థానిక ఆర్టీసీ బస్ స్టేషన్ లో స్పీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన , ఎయిడ్స్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పీడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ప్రశంశిరాముల నాగరాజు, ప్రాజెక్టు డైరెక్టర్ కొండమడుగు భాను కుమార్, కౌన్సిలర్ రేణుక, ఔట్ రీచ్ వర్కర్స్ శ్రవంతి, వాణి, ఆర్టీసీ సిబ్బంది అన్వర్ పాషా, వెంకటేష్, నాయకులు మేడి కోటేష్, వరుకు రాములు పాల్గొన్నారు.

భరణి కుమార్‌కు ఉత్తమ జిల్లా సైన్స్ అధికారి అవార్డు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

రాష్ట్ర స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ 2023 లో ఉత్తమ జిల్లా సైన్స్ అధికారిగా జిల్లా సైన్స్ అధికారి చింతమల్ల భరణి కుమార్‌కు రాష్ట్ర స్థాయి అవార్డ్ వచ్చినట్లు తెలిపారు.



స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ లో యాదాద్రి భువనగిరి జిల్లా 100 శాతం పాఠశాలలు రిజిస్టర్ అయి, అధిక సంఖ్యలో విద్యార్థుల జట్లను నమోదు చేయించడం, ఉత్తమ ఐడియాలను అందించడం వల్ల జిల్లా రాష్ట్రస్థాయిలో ముందు వరసన నిలిపినందుకు ఈ అవార్డు వచ్చినదని తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ ప్రతినిధులు తెలిపారు. ఈ అవార్డును రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి వాకాటి కరుణ, తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఇన్నోవేషన్ అధికారి శాంత తౌటం, యూనిసెఫ్ ప్రతినిధులు అందజేశారు. రాష్ట్ర స్థాయి లో 5 ఉత్తమజిల్లా సైన్స్ అవార్డులలో జిల్లా సైన్స్ అధికారి భరణి కుమార్ కు వచ్చినందుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా విద్యాశాఖ అధికారి యస్ నారాయణ రెడ్డి , జిల్లా అధికారులు అభినందించారు.

విద్యుద్ఘాతంతో గొర్రె,మేక మృత్యువాత

నవతెలంగాణ –మోతె



విద్యుద్ఘాతంతో గొర్రె, మేక మృత్యువాతపడిన సంఘటన మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామంలో బుధవారం జరిగింది. గ్రామానికి చెందిన వీరబోయిన శ్రీను గొర్రెపోతు, మేక విద్యుద్ఘాతానికి గురై మృతిచెందాయి. వాటి విలువ 30 వేల ఉంటుందని బాధిత శ్రీను వాపోయాడు. సంఘటనా స్థలాన్ని ఏఈ శాంత సందర్శించారు. విద్యుత్ పై అధికారులకు దరఖాస్తు చేసుకుంటే నష్టపరిహారం వస్తుందని తెలిపారు.

శంకరయ్య, వెంకటయ్యలపై విమర్శలు తగదు

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య,బీఆర్ఎస్ యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కర్రె వెంకటాయ్యలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శలు చేయడం తగదని బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్ అన్నారు. బుధవారం స్థానిక కమలమ్మ, జనార్ధన్ గార్డెన్ ఆవరణలో ఆ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ పై బురద జల్లొద్దన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి కృత నిశ్చయంతో పనిచేస్తున్నదన్నారు ఈ సమావేశంలో దయ్యాల సంపత్ , బింగి గణేష్,ఫయాజ్‌తదితరులు పాల్గొన్నారు.

. టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా రవిచంద్ర

నవతెలంగాణ- రామన్నపేట



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మండలంలోని ఉత్తటూరు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మేడి రవిచంద్రను నియమిస్తు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మేడి రవిచంద్ర మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్‌స్టార్ క్యాంపెనర్, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, శంకర్ నాయక్, రామన్నపేట మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

బిల్డర్స్ రూఫ్ టైల్స్ షాప్ ప్రారంభం

వలిగొండరూరల్ : మండల కేంద్రంలోని డీపీఆర్ ఫంక్షన్ హాల్ లో దొనూరు వెంకటరమణారెడ్డి, ప్రశాంతి వారి బిల్డర్స్ రూఫ్ టైల్స్ షాప్‌ను మండడి నరేందర్ రెడ్డి, రమ దంపతులు చేతుల మీదుగా బుధవారంప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రమేష్ రెడ్డి, ఇన్‌ఛార్జి లక్ష్మణ్, రాము, టైల్స్ జనరల్ మేనేజర్ రాజగోపాల్, పరాశక్తి సిమెంట్ సేల్స్ మేనేజర్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ - భువనగిరి



వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ ఏ పార్టీతో పొత్తులు పెట్టుకోదని, ఒంటరిగానే పోటీ చేస్తుందని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. బుధవారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీఎస్పీ, కాంగ్రెస్ పార్టీల మధ్య పొత్తు కుదిరే అవకాశముందన్న ప్రచారం రాజకీయ వర్గాల్లో జరుగుతున్న సమయంలో ఆయన కీలక ప్రకటన చేశారు. బీఎస్పీ కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంటుందని వచ్చిన వార్తల్లో నిజం లేదన్నారు. రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకమైనా బీఎస్పీ మాత్రం ఒంటరిగానే పోటీ చేస్తుందన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమ గాయకురాలు దివంగత బెల్లి లలిత ఆశయ సాధనకు బీఎస్పీ నిరంతరం కృషిచేస్తుందన్నారు. బీఎస్పీ అధికారంలోకి వచ్చిన వెంటనే యాదాద్రి జిల్లా పేరును బెల్లి లలిత భువనగిరి జిల్లాగా మారుస్తామన్నారు. ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణలో కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. అమరుల ఆకాంక్షలు నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే దళితులు, మేధావులు, ఉద్యమకారులపై బీఆర్ఎస్ నేతలు దాడులకు పాల్పడుతూ హత్యలు చేస్తున్నారని అన్నారు.ప్రభుత్వ భూముల కబ్జాలను దోపిడీ, దౌర్జన్యాలను అడ్డుకున్న రిటైర్డ్ ఎంపీడీవోను బీఆర్ఎస్ నేతలు హత్య చేశారన్నారు. నేరళ్లలో ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న దళితులపై దాడులు చేశారని గుర్తు చేశారు. ఆ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రహస్య అజెండాతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. కేంద్రంలో పరిపాలన గాలికొదిలేసి మత విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయం చేస్తున్నబీజేపీ, రాష్ట్రంలో నియంత పాలన కొనసాగిస్తున్న బీఆర్ఎస్ పార్టీలు వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. .రాబోయే ఎన్నికలలో ప్రజలందరూ బీఎస్పీకి అండగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ ప్రధాన కార్యదర్శి జోడి రాజుజిల్లా ఇంచార్జిలు కొండమడుగు రాజు, బండారు రవివర్ధన్, బట్టు రామచంద్రయ్య, జిల్లా అధ్యక్షుడు ఉప్పల జహంగీర్, జిల్లా మహిళా కన్వీనర్ పశునాది సంతోష, కొమ్ము సరిత, నల్గొండ జిల్లా అధ్యక్షుడు పుడారి సైదులు కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాయులు బూషిప్ప మల్లేష్, ప్రధాన కార్యదర్శి బిచ్చాల మహేష్, అర్జునరాజ్ సెక్రటరీ అన్నంపట్ల బాలస్వామి, కోశాధికారి వడ్డేపల్లి దాసు, ఈసీ సభ్యుడు కోరబోయిన పాండు పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలి

ఆలేరురూరల్: బహుజనులందరూ ఒకతాటిపై ఉండి బహుజన రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని కొలనుపాకలో ఆ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆయన పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ సంఘటితంగా లేనప్పుడు దాడులు, హింసలు జరుగుతుంటాయన్నారు. దాన్ని సంఘటితంగా ఎదుర్కోవాలని పేర్కొన్నారు. .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు సంగి నవీన్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి గందమల్ల కార్తీక్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేష్, ఉపాధ్యక్షుడు గణేష్ ,నాయకులు గంధ మల్ల చరణ్ ,భాస్కర్ ,అంజయ్య ,మల్లేష్ ,గణేష్ ,శేఖర్, బాలరాజు ,నాగరాజు ,అశోక్ ,నాగరాజు ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ధూప దీప నైవేద్య పథకంలో జీతాలు పెంచిన ఘనత కేసీఆర్‌ది

నవతెలంగాణ- ఆలేరురూరల్



దేవాలయాల్లో నిత్యం పూజారాధన చేసే అయ్యగార్లకు ధూప దీప నైవేద్యంలో జీతాలు 10000 రూపాయలకు పెంచిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు .బుధవారం మండలంలోని కొలనుపాకలో చండికాంబ సహిత సోమేశ్వర స్వామి దేవస్థానంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకముందు దేవాలయాల్లో పూజలు నిర్వహించే అర్చకులకు రూ.2500ఉండేదని రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత రూ.6000 పెంచగా ఇటీవల రూ.10000 సీఎం కేసీఆర్ ప్రకటించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నాగిరెడ్డి, డిపిఓ సునంద ,గ్రామ సర్పంచ్ అరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ ,మదర్ డెయిరీ డైరెక్టర్ సోమిరెడ్డి ,ఉప సర్పంచ్ మామిడాల అనిత అంజయ్య, అర్చక నిర్వాహకులు సోమయ్య ,వార్డు సభ్యులు జంగా కమల స్వామి ,తోడేటి నరేందర్, జంగా పరశురాములు, గుర్రాల బాలరాజు, పిఏసిఎస్ డైరెక్టర్ మల్లేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింలు, విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు భానుచందర్ ,మాజీ సర్పంచ్‌లు ఐలయ్య ,మల్లేష్ పాల్గొన్నారు.

37వ ఎడిషన్ ఒలంపిక్ రన్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ -భువనగిరి

37వ ఎడిషన్ ఒలంపిక్ రన్ విజయవంతం చేయాలని 37 ఒలంపిక్ రన్ కమిటీ చైర్మెన్ నాగారం అంజయ్య కన్వీనర్ నాతి కృష్ణమూర్తి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో అమరవీరుల స్థూపం ప్రిన్స్ చౌరస్తా నుండి ప్రారంభమై ప్రీతి జనరల్ స్టోర్ మిడిల్ పెట్రోల్ పంప్ మీదుగా తిరిగి జూనియర్ కాలేజ్ గ్రౌండ్ కి చేరుకుంటుందన్నారు.300 మంది క్రీడాకారులు పాల్గొని క్రీడాజ్యోతి తో జూనియర్ కాలేజీ చేరుకొని ముగింపు సమావేశంలో పాల్గొంటారని ఈ కార్యక్రమ ప్రారంభంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తిబాల భాస్కర్, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డిపాల్గొంటారని తెలిపారు.

యోగా ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం

నవతెలంగాణ - భువనగిరి

యోగా సాధన ద్వారా స్థిరమైన, ఆరోగ్యవంతమైన జీవితాన్ని సాధించవచ్చని జిల్లా కలెక్టరు పమేలా సత్పతి అన్నారు. బుధవారం జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ప్రపంచ యోగ దినోత్సవాన్ని కలెక్టర్ ప్రారంభించి మాట్లాడుతూ మనిషి శారీరక, మానసిక, ఆధ్యాత్మిక కోణాలన్నింటిని సంయోగపరిచి స్థిరమైన, సంతృప్తికరమైన ఆరోగ్యవంతమైన జీవితాన్ని సాధించడానికి యోగా దోహదం చేస్తున్నదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఏరియా ఆసుపత్రి కోఆర్డినేటర్ డాక్టర్ యం. యస్. చిన్నా నాయక్, డాక్టర్ వినోద్, డాక్టర్ అనిల్ రెడ్డి, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు డాక్టర్ శిల్పిని, డాక్టర్ యశోద, పాల్గొన్నారు. మోత్కూరు, భూదాన్‌పోచంపల్లి, చౌటుప్పల్, ఆలేరుమండలకేంద్రంలో యోగా దే నిర్వహించారు.



జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ–మోత్కూర్

తెలంగాణ ఉద్యమ తొలి, మలిదశ ఉద్యమానికి ఊపిరిపోసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆచార్య జయశంకర్ 12వ వర్ధంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం మోత్కూర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి, నాయకులు దొంతోజు, యాదగిరి, అన్నందాసు మత్స్యగిరి, మణికంఠ, నర్సింహ, మల్లయ్య, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

కుల వృత్తులను ఆదుకున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం

నవతెలంగాణ- ఆలేరు రూరల్

సీఎం కేసీఆర్ కుల వృత్తులకు ఆదుకునేందుకు లక్ష రూపాయల రుణం ఇస్తున్నారని మదర్ డెయిరీ డైరెక్టర్ దొంతిరి సోమిరెడ్డి అన్నారు .బుధవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో జైన్ మందిర్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల కుటుంబాలను ఆదుకోవడంలో మనసున్న మారాజుగా సీఎం కేసీఆర్ ఉంటున్నారన్నారు. ముచ్చటగా మూడవసారి రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య, వార్డు సభ్యులు జంగా పరశురాములు, నాయకులు భాసెట్టి రాజు,మహేందర్,శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లో జిల్లా విద్యార్థికి అవార్డు

నవతెలంగాణ - భువనగిరి



తెలంగాణ రాష్ట్ర స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ –2023 లో భువనగిరి జిల్లా లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(జూనియర్ కాలేజి) కి చెందిన మాటూరి విఘ్నేష్ వారి జట్టు చేసిన పోర్టబుల్ బండి అనే ఇన్నోవేషన్ రాష్ట్ర స్థాయి లో ఎన్నికైంది. గైడ్ టీచర్ బి. శ్రీనివాస్ సమక్షంలో ఈ ప్రాజెక్టును నిర్మించారు. అనంతరం దక్షిణ భారతదేశ రీజినల్ లెవెల్ పోటీలకు ఎంపిక చేశారు .ఈ పోర్టబుల్ బండి అనేది వీధి వ్యాపారులు (వాహనాలపై వ్యాపారం చేసేవారు) తక్కువ ప్రదేశంలోనే ఎక్కువ వస్తువులు అమ్ముకునే లా ఒక బహుళ ఉపయోగ వాహనం. అవార్డులో భాగంగా విద్యార్థుల నలుగురికి అలాగే గైడ్ ఉపాధ్యాయులకు సర్టిఫికెట్ , ట్యాబ్‌లను బహుమతిగా అందజేశారు. ఈ అవార్డు ను ఐటి శాఖ కార్యదర్శి జయేష్ రంజన్ , తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఇన్నోవేషన్ అధికారి శ్రీమతి శాంత తౌటం , యూనిసెఫ్ ప్రతినిధుల చేతులమీదుగా తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి భరణి కుమార్ ఉన్నారు

పీవైఎల్ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ - భువనగిరి

ఈ నెల 30న జిల్లాకేంద్రంలోని బాబుజగ్జీవన్‌రామ్ భవనంలో నిర్వహించనున్న పీవైఎల్ జిల్లా మహాసభ ను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ కోరారు.బుదవారం భువనగిరి ప్రిన్స్ కార్నర్ వద్ద కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిర బోయిన బాల కృష్ణ, వెంకటేష్, ఉదయ్, మహంకాళి నర్సింహులు పాల్గొన్నారు.